

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక


నల్లగొండ

08 పేజీలు | గురువారం 09 నవంబర్ 2023 | www.navatelangana.com

- నామ పత్రాలు వేయనున్న అభ్యర్థులు
- మనిషికి రూ.200 నుంచి 500 వరకు...
- దృష్టి పెట్టని వ్యయ పరిశీలకులు

నేడు నామినేషన్ల హోరు

అసెంబ్లీ ఎన్నికలకు నామినేషన్ల చివరి గడువు ఇంకా రెండు రోజులు మాత్రమే ఉంది. రిటర్నింగ్ అధికారులు ఈనెల 3న నామినేషన్లకు నోటిఫికేషన్ విడుదల చేయగా ఈనెల 10వ తేదీన చివరి తేదీ గడువు విధించారు. ఇప్పటికే ప్రారంభమైన నామినేషన్లు స్వతంత్ర అభ్యర్థులు ఆయా చిన్న పార్టీల నాయకులు నామినేషన్లు దాఖలు చేశారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మందకోడిగా సాగిన నామినేషన్ల పర్వం నేడు గురువారం ఏకాదశి కావటం...మంచి రోజు ఉండటం తో ఇదే రోజు ప్రధాన పార్టీల అభ్యర్థులు గురువారం వేసేందుకు సిద్ధమయ్యారు.



నవతెలంగాణ-మిర్యాలగూడ

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ప్రధాన పార్టీలైన బీఆర్ఎస్, సీపీఐ(ఎం), కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులు నేడు నామినేషన్లు వేయనున్నారు. ఆ పార్టీ అభ్యర్థులు జన సమీకరణ చేసి నియోజక వర్గా కేంద్రాల్లో పెద్ద ఎత్తున ర్యాలీలు నిర్వహించేందుకు సన్నద్ధమవుతున్నారు. ఇప్పటికే ఆయా పార్టీల నాయకులు ద్వితీయ శ్రేణి నాయకులను జన సమీకరణ చేయాలని పురమాయించారు. పెద్ద ఎత్తున జన సమీకరణ చేయాలని ఎంత ఖర్చైనా భరిస్తామని కింది స్థాయి నాయకులకు అభ్యర్థులు చెప్తున్నారు. దీంతో జన సమీకరణ కోసం కింది స్థాయి కేడర్ తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ నెల 10న శుక్రవారం మంచి రోజు కూడా కావడంతో ఆరోజు కూడా నామినేషన్లు దాఖలు చేయనున్నారు.

అన్ని నియోజవర్గాల్లోనూ నేడు నామినేషన్లు

ఉమ్మడి నల్గొండ జిల్లాలో 12 అసెంబ్లీ నియోజకవర్గాలలో ప్రధాన పార్టీలైన బీఆర్ఎస్, సీపీఐ(ఎం), కాంగ్రెస్, బీజేపీ, బీఎస్పీ అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయనున్నారు. ఇప్పటికే నల్గొండలో కాంగ్రెస్ అభ్యర్థి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నామినేషన్ వేశారు. బుధవారం కోదాడలో బీఆర్ఎస్ అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్ నామినేషన్ వేశారు. భువనగిరిలో కాంగ్రెస్ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి నామినేషన్ వేశారు. గురువారం కూడా మరో సెట్ నామినేషన్ దాఖలు చేయనున్నారు.

మనిషికి 200 నుంచి 500 వరకు...

నామినేషన్‌కి వచ్చే పెయిడ్ ఆర్టిస్టులకు మనిషికి 200 నుంచి 500 రూపాయల వరకు ఇచ్చేందుకు పార్టీలు సిద్ధమయ్యాయి. ప్రధానంగా బీఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలో డబ్బులు ఇచ్చి జనం సమీకరించినందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. ఆ పార్టీ కిందిస్థాయి నాయకులకు వార్డులు గ్రామాల వారిగా లక్షల రూపాయలు అందించినట్లు సమాచారం. ప్రతి 20 మందికి ఒక లీడర్ ఏర్పాటు చేసి వారిని సమీకరిస్తున్నారు నామినేషన్‌కు వచ్చిన వారి పేర్లను ఆయా ఇన్‌చార్జి నమోదు చేసుకొని నామినేషన్ పూర్తయ్యాక

▸ మిగతా 7లో...

భారీగా నామినేషన్లు దాఖలు

- దాఖలైన 90 నామ పత్రాలు
- కుంభం, సునీత, బీర్ల, బొల్లం నామినేషన్లు దాఖలు

7లో...

నేను లోకల్ ఒక్క ఛాన్స్ ఇవ్వండి

- పైళ్ల వల్లనే ట్రిబుల్ ఆర్ అలైన్మెంట్ మార్చారు
- కాంగ్రెస్ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి
- జనసంద్రంలా మారిన పట్టణ దారులు

7లో...

ఎర్రజెండా ముద్దుబిడ్డ ముదిరెడ్డి సుధాకర్ రెడ్డిని గెలిపించండి

- రాజకీయాలు వ్యాపార రంగంగా మారాయి
- మైనార్టీల హక్కుల కోసం పనిచేసేది ఎర్రజెండా మాత్రమే
- సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలి
- నియోజకవర్గ విస్తృత సమావేశంలో జూలకంటి రంగారెడ్డి



నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్

నిరంతరం ప్రజా సమస్యలపై పనిచేస్తూ పోరాటపటిమగలిగిన నాయకుడు నలగొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సుధాకర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం మిర్యాలగూడ రోడ్డుని ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో సీపీఐ(ఎం) నల్గొండ నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రంగారెడ్డి మాట్లాడుతూ దేశంలో రాష్ట్రంలో రాజకీయాలు ఒక వ్యాపార రంగంగా మారాయన్నారు. పెట్టుబడి పెట్టి లాభాలు పొందాలనే స్వభావంతో కొన్ని రాజకీయ పార్టీలు డబ్బు బలంతో ఎన్నికల్లో ప్రచారాలు నిర్వహిస్తున్నాయన్నారు. తెలంగాణ ధనిక రాష్ట్రం అయినప్పటికీ అప్పుల తెలంగాణగా మార్చారని ఆరోపించారు. ప్రజా సమస్యల పట్ల స్పష్టమైన అవగాహనతో రైతులు, కార్మికులు, మహిళలు మైనారిటీల హక్కుల కోసం నిరంతరం పనిచేస్తున్న ఎర్ర జెండా ముద్దుబిడ్డ ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు.

ప్రశ్నించే కమ్యూనిస్టులు అసెంబ్లీలో ఉండాలి: ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి

సమాజంలో జరుగుతున్న అవినీతి అక్రమాలను ప్రశ్నిస్తూ ప్రజా సంక్షేమ కార్యక్రమాలు పేదలకు అందే విధంగా జరగాలంటే శాసనసభలో కమ్యూనిస్టులు ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి వర్గ

▸ మిగతా 7లో...

రాష్ట్ర సరిహద్దుల్లో గట్టి నిఘా

- అంతర్రాష్ట్ర సరిహద్దు జిల్లాల అధికారుల పరస్పర సమన్వయ సమావేశం
- వాడపల్లి చెక్ పోస్ట్ తనిఖీ చేసిన కలెక్టర్, ఎస్పీ



నవతెలంగాణ -మిర్యాలగూడ

తెలంగాణ రాష్ట్రం శాసనసభ ఎన్నికల సందర్భంగా వాడపల్లి వద్ద ఏర్పాటు చేసిన సమీకృత చెక్ పోస్ట్‌ను జిల్లా కలెక్టర్ అర్వి.కర్ణన్, ఎస్పీ అపూర్వ రావు, తనిఖీ చేశారు. వీరితో పాటు ఆంధ్ర రాష్ట్ర పల్నాడు జిల్లా కలెక్టర్ ఎల్.శివ శంకర్, ఎస్పీ రవి శంకర్ రెడ్డి, అధికారులు ఉన్నారు.ఇరు రాష్ట్రాల నుండి అక్రమ మద్యం,నగదు సరఫరా కాకుండా పటిష్ఠ నిఘా పెడుతూ తనిఖీలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ లు,ఎస్.పి.లు ఆయా శాఖల అధికారులు,సిబ్బందికి సూచించారు. బుధవారం వాడపల్లి చెక్ పోస్ట్‌ను పరిశీలించి పలు సూచనలు చేశారు.అనంతర అంతర్రాష్ట్ర సరిహద్దు జిల్లాల కలెక్టర్లు,ఎస్పీలు సంబంధిత ఇతర అధికారులతో వాడపల్లి పెన్న సిమెంట్ ఫ్యాక్టరీ కాన్ఫిరెన్స్ హాల్ లో పరస్పర సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర శాసన సభ ఎన్నికల సందర్భంగా అంతరాష్ట్ర, అంతర్ జిల్లా సరిహద్దు ప్రవేశ ,నిష్క్రమణ మార్గాలలో 24/7 చెక్ పోస్టులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.సరిహద్దు ప్రాంతాల్లో ఇరు రాష్ట్రాల నుండి అక్రమ మద్యం, నగదు



కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన రవీందర్

నవతెలంగాణ-చిట్యాలటౌన్

బీజేపీ రాష్ట్ర నాయకులు, చిట్యాల మాజీ జెడ్పీటీసీ, ఒకటో వార్డు కౌన్సిలర్ శేపూరి రవీందర్ తన అనుచరులతో బుధవారం ప్రగతి భవన్ లో రాష్ట్ర ఐటీ పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు, విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ రానున్న శాసనసభ ఎన్నికల్లో నకిరేకల్ నియోజకవర్గం నుండి చిరుమర్తి లింగయ్యను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య, నల్లగొండ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ బండా నరేందర్ రెడ్డి, జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వనమా వెంకటేశ్వర్లు, ఉప్పల వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

కమ్యూనిస్టులను గెలిపించాలి

- సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు బొంతల చంద్రారెడ్డి

నవతెలంగాణ-చిట్యాల

నిరంతరం ప్రజల కోసం పని చేసే కమ్యూనిస్టు నాయకులు అసెంబ్లీ లో ఉండే విధంగా ఓట్లు వేసి గెలిపించాలని సిపిఎం సీనియర్ నాయకులు బొంతల చంద్రారెడ్డి విజ్ఞప్తి చేశారు. చిట్యాలలో బుధవారం జరిగిన సిపిఎం మండల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రైతులకు సకాలంలో రుణమాఫీ చేసి వారిని ఆదుకోవడంలో, రైతులకు ఉచితంగా ఎరువులు అందిస్తామని ఇచ్చిన హామీని అమలు చేయడంలో కెసీఆర్ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. పదవుల కోసం పార్టీ లు మార్చే అవకాశ వాద అభ్యర్థుల విషయంలో ఆలోచించి ఓటు వేయాలని ప్రజలకు సూచించారు. సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ మాట్లాడుతూ ఈ నెల పదో తేదీన నకిరేకల్ సిపిఎం అభ్యర్థి బొజ్జ చిన్న వెంకులు నామినేషన్ వేసే కార్యక్రమానికి భారీ సంఖ్యలో పార్టీ సభ్యులు, సానుభూతిపరులు, అభిమానులు, వివిధ రంగాల ప్రజలు అధిక సంఖ్యలో



హాజరు కావాలని కోరారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అవిశెట్టి శంకరయ్య, మల్లం మహేష్, జిట్ట సరోజ, రూరల్ మండల కార్యదర్శి అరూరి శ్రీను, నాయకులు శీలా రాజయ్య, ఐతరాజు నర్సింహా, లడే రాములు, గుడిసె లక్ష్మినారాయణ, కత్తుల లింగస్వామి పాల్గొన్నారు.

బూత్‌కమిటీ సభ్యులంతా కలిసికట్టుగా పనిచేయాలి



- ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి, ఎమ్మెల్యే భగత్

నవతెలంగాణ -పెద్దవూర

బూత్ కమిటీ సభ్యులందరు కలిసి కట్టుగా పని చేయాలని ఉమ్మడి జిల్లా ఎంఎల్‌సీ సాగర్ నియోజకవర్గం ఎన్నికల ఇంచార్జి ఎంసీ కోటిరెడ్డి, రామచంద్ర నాయక్‌లు పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలోని మల్లిఖార్జున ఫంక్షన్ హాల్లో సాగర్ నియోజకవర్గ బూత్ కమిటీ సమావేశంలో వారు మాట్లాడారు. రాబోయే ఎన్నికల్లో బూత్ కమిటీ సభ్యుల పాత్ర కీలకమని అన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే నోముల భగత్ మాట్లాడుతూ తనను అన్ని వర్గాల ప్రజలు ఆదరించాలని కోరారు. ఈ నెల 14న హాలియా పట్టణంలో జరుగనున్న సీఎం కేసీఆర్ సభను విజయవంతం చేయాలని కోరారు. అనంతరం మండల కేంద్రం లో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. కొత్తగా పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి సాధారంగా ఆహ్వానించారు. రాష్ట్ర నాయకులు కడారి అంజయ్య యాదవ్, ఎంపీపీ చెన్ను అనురాధ సుందర్ రెడ్డి, జడ్పీటీసీ అబ్బిడి కృష్ణా రెడ్డి, పాక్స్ చైర్మన్ గుంటుక వెంకట్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు జాటావత్ రవి నాయక్, స్థానిక సర్పంచ్ నడ్డి లింగయ్య, మాజీ ఎంపీపీ కూరాకుల అంతయ్య, మండల రైతు సామన్వయ సమితి అధ్యక్షులు గజ్జెల లింగారెడ్డి, మిట్టపల్లి శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు కర్ణ బ్రహ్మా రెడ్డి, కార్మిక సంగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ బషీర్, సుంకిరెడ్డి వెంకట్ రెడ్డి, బొడ్డుపల్లి చంద్రశేఖర్, ముని రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచ్లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

బీఎస్పీతోనే మహనీయుల ఆశయాలు సాధ్యం

- బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి డా.కోమటిరెడ్డి సాయితేజ రెడ్డి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

మహనీయుల ఆశయాలు సాధ్యం కావాలంటే అది కేవలం బీఎస్పీ తోనే సాధ్యమని బీఎస్పీ పార్టీ నల్లగొండ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కోమటిరెడ్డి సాయి తేజ రెడ్డి అన్నారు. బీఎస్పీ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు బీఎస్పి జిల్లా కమిటీ బీఎస్పి ఎమ్మెల్యే అభ్యర్థిగా నల్లగొండ జిల్లా కేంద్రానికి చెందిన డాక్టర్ కోమటిరెడ్డి సాయి తేజ రెడ్డిని ప్రకటించింది. ఈ సందర్భంగాఎమ్మెల్యే అభ్యర్థి కోమటిరెడ్డి సాయి తేజ రెడ్డి మాట్లాడుతూ బహుజన వాదానికి కట్టుబడి ఉన్నానని అన్నారు. ప్రతి ఒక్కరు ఏనుగు గుర్తుపై ఓటు వేసి బీఎస్పీ పార్టీని గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీఎస్పీ స్టేట్ మహిళా కన్వీనర్ నర్రా నిర్మల, జిల్లా ఇన్చార్జ్ పంబాల అనిల్, జిల్లా ఇంచార్జ్ అంకెపాక శ్రీనివాస్,జిల్లా వైస్ ప్రెసిడెంట్ ఒంటిపాక యాదగిరి, జిల్లా జనరల్ సెక్రెటరీ కత్తుల కాన్షిరం, జిల్లా ఈసీ నెంబర్ గ్యార మారయ్య, జిల్లా



మహిళా కన్వీనర్ పోకల ఏలిజబెత్ జిల్లా మహిళా కన్వీనర్, గోస్కొండ కవిత, జిల్లా కోశాధికారి చాంద్ పాషా, నియోజకవర్గ అధ్యక్షుడు పెరిక అభిలాష్, నియోజకవర్గ కార్యదర్శి పందిరి సైదులు, దున్న లింగస్వామి, కనగల్, తిప్పర్తి మండల నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ హయాంలోనే అభివృద్ధి



- మాజీ సీఎల్పీ నేత జానారెడ్డి
- కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ కౌన్సిలర్లు

నవతెలంగాణ-నాగార్జునసాగర్

కాంగ్రెస్ హయాంలో 40ఏండ్లుగా నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చేశానని బిఆర్ఎస్ పార్టీ ఒక కుటుంబ పార్టీ అని అలాంటి పార్టీని ఎవరు నమ్మవద్దని మాజీ సీఎల్పీ నేత జానారెడ్డి అన్నారు. బుధవారం నందికొండ మున్సిపాలిటీకి చెందిన బిఆరెస్ 9వ వార్డు కౌన్సిలర్ ఈర్ల రామకృష్ణ,6వ వార్డు కౌన్సిలర్ ఆదాసు నాగ రాణి విక్రమ్ బుధవారం కాంగ్రెస్ సీనియర్ నాయకులు మోహన్ రావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి, నాగార్జునసాగర్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు జయవీర్ రెడ్డి సమక్షంలో వందల సంఖ్యలో భారీ ఎత్తున తమ అనుచరులతో కలిసి కాంగ్రెస్ పార్టీ లో చేరారు.అంతకుముందు భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. అనంతరం జానారెడ్డి మాట్లాడుతూ 8 పర్యాయాలు తనని ఆదరించి అభిమానించిన ప్రజలకు అందరికీ రుణపడి ఉంటానని అన్నారు. అదేవిధంగా రుణ భారాన్ని తగ్గించడానికి పేద సన్నకారు రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజలు ఆలోచించి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు.ఈకార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ లింగారెడ్డి,తుమ్మల పల్లి శేఖర్ రెడ్డి,శంకర్ నాయక్,వైన్స్ ప్రసాద్,బత్తుల వెంకటేశ్వర్లు,ఓర్సు నరసింహారావు, ఉంగరాల శ్రీను, రంగా రెడ్డి,మీ సేవ సుమన్, నాగరాజు, రామకృష్ణ రెడ్డి, వేణు, శంకర్, రాంబాబు నియోజకవర్గ ముఖ్యనాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



రేపు నామినేషన్ వేయనున్న సీపీఐ(ఎం) అభ్యర్థి వెంకులు

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ నియోజకవర్గ సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జ చిన్న వెంకులు ఈనెల 10న నామినేషన్ వేయనున్నట్లు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీళ తెలిపారు. బుధవారం పట్టణంలోని నర్ర రాఘవరెడ్డి భవనంలో ఆ పార్టీ పట్టణ, మండల కమిటీల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 10వ తేదీన జరిగే నామినేషన్ కార్యక్రమానికి నాయకులు, కార్యకర్తలు, యువకులు, పార్టీ అభిమానులు, మేధావులు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు. నామినేషన్ సందర్భంగా బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో సిపిఎం అభ్యర్థి బొజ్జ చిన్న వెంకులు, పార్టీ మండల కార్యదర్శి రాచకొండ వెంకట్ గౌడ్, పట్టణ కార్యదర్శి ఒంటెపాక వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ మర్రి వెంకటయ్య, కేతపల్లి మండల కార్యదర్శి లూ ర్దు మారయ్య, సీనియర్ నాయకులు యానాల కృష్ణారెడ్డి, బాచుపల్లి ప్రకాష్ రావు, రాజు, సుధీర్ పాల్గొన్నారు.

లౌకిక ప్రజాస్వామ్య శక్తులను బలపరచాలి

- సీపీఐ(ఎం)జిల్లా కమిటీ సభ్యులు ఆనంద్

నవతెలంగాణ-పెద్ద అడిశర్లపల్లి



భాజపా తోపాటు దాని మిత్రపక్షాలను తిరస్కరించి, లౌకిక ప్రజాస్వామ్య, సామాజిక పోరాట శక్తులను బలపర్చాలని సీపీఐ(ఎం)జిల్లా కమిటీ సభ్యులు కంబాలపల్లి ఆనంద్ పిలుపునిచ్చారు. బుదవారం మండల కేంద్రంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సమావేశంలో కంబాలపల్లి ఆనంద్ మాట్లాడారు. బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీలు ప్రత్యక్షంగానో పరోక్షంగానో భాజపాకు సహాకరించడం వల్లనే మద్యం కుంభకోణంలో ఎమ్మెల్సీ కవితను అరెస్టు చేయలేదన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం)మండల కార్యదర్శి పెరిక విజయ్ కుమార్, మండలి రాజశేఖర్, ధర్మాపురం దేవయ్య ,మూడావత్ చంద్రు నాయక్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థి వీరేశంను గెలిపించండి



నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశంను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ బుధవారం మండలంలోని మర్రురు గ్రామంలో ఎంపీపీ బచుపల్లి శ్రీదేవి గంగాధర్ రావు ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ ఓట్లు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వలిశెట్టి స్వప్న, మండల అధ్యక్షుడు నకిరేకంటి యేసు పాదం, మాజీ సర్పంచ్ నకిరేకంటి నరేందర్, మాజీ ఎంపీటీసీ బాలరాజు, నాయకులు నర్సింగ్ నాగరాజు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ సీనియర్ నేత

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

నల్లగొండలో కాంగ్రెస్ కు భారీ షాక్ తగిలింది. సీనియర్ కాంగ్రెస్ నేత తిప్పర్తి మాజీ జడ్పిటిసి తండు సైదులు గౌడ్‌తో పాటూ మాజీ జడ్పిటిసి తుమ్మల లింగస్వామి యాదవ్, నల్లగొండ వైస్ ఎంపిపి పరమేష్, మాజీ ఎంపిటిసి ఎన్.లక్ష్మణరావు, తిప్పర్తి, కనగల్ మండలాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు మూకుమ్మడిగా కాంగ్రెస్ పార్టీకీ రాజీనామాలు చేసి గులాబీ గూటికి చేరారు. బుధవారం హైదరాబాద్ లో బిఆర్ఎస్ వర్కింగ్ కమిటీ అధ్యక్షుడు, రాష్ట్ర పురపాలక, ఐటీ మంత్రి కలువకుంట్ల తారకరామారావు, రాష్ట్ర విద్యుత్ శాఖామంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి నల్లగొండ శాసన సభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి,జడ్ పి చైర్మన్ బండా నరేందర్ రెడ్డిల సమక్షంలో బిఆర్ఎస్ లో చేరారు.

బావిలో పడి వ్యక్తి మృతి

నవతెలంగాణ-కేతపల్లి

బావిలో పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన బుధవారం కేతేపల్లి మండలంలోని కొత్తపేట గ్రామంలో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. కేతేపల్లి మండలంలోని కొత్తపేట గ్రామానికి చెందిన చందుపట్ల జైలు వయసు 60 మంగళవారం సాయంత్రం ఊరు శివారులోని చెరువు వద్దకు చేపలు పట్టడం వెళ్ళినాడు. జైలు చేపలకు ఎరవేసేందుకు చెరువు పక్కన ఉన్న భావి వద్ద ఎర్రల కోసం తోవ్వుచుండగా ఒకసారిగా జారీ బావిలో పడ్డాడు. బావిలో పడిన జైలును ఎవరు గమనించకపోవడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. జైలు ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు బంధువులు వెతికి వెళ్లి చూడగా అప్పటికే బావిలో శవమై తేలి ఉన్నాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నకిరేకల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని కేతపల్లి ఎస్సై శ్రీకాంత్ చెప్పారు.

'6గ్యారంటీ పథకాలు గడపగడపకు తీసుకెళ్లాలి'



నవతెలంగాణ- కోదాడ రూరల్

కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ గ్యారెంటీ పథకాలు గడపగడపకు తీసుకుని వెళ్లాలి అని హుజూర్నగర్ ఎమ్మెల్యే అభ్యర్థి ఉత్తంకుమార్ రెడ్డి కోదాడ ఎమ్మెల్యే అభ్యర్థి పద్మావతి రెడ్డి లు అన్నారు. బుధవారం పట్టణ పరిధిలోని తమ్మర గ్రామ శివారులో ఉన్న సీతారామ ఫంక్షన్ హాల్ ల ఏర్పాటు చేసిన సమావేశంలో వివిధ పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలోకి భారీ ఎత్తున నాయకులు కార్యకర్తలు చేరారు. చేరిన వారిలో మూడవ వార్డు కౌన్సిలర్ సామినేని నరేష్ నాల్గవ వార్డు కౌన్సిలర్ సామినేని రమేష్ ప్రమీల, కాపుగల్లు ఎంపీటీసీ తలసాని శ్రీలత జగన్, పిఎసిఎస్ డైరెక్టర్ కమతం వెంకటయ్య,గణపవరం టిడిపి గ్రామ శాఖ అధ్యక్షుడు సాగ శీను , అలాగే సీనియర్ న్యాయవాది కామిశెట్టి వెంకటేశ్వర్లు ,పద్మావతి తదితరులు పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గెలుపుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకుని వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు, టిపిసిసి డెలిగేట్ లక్ష్మీనారాయణ రెడ్డి, మహబూబ్ జానీ, ఎర్నేని వెంకటరత్నం బాబు, కేఎల్ ఎన్ ప్రసాద్, సుమన్ రెడ్డి పాల్గొన్నారు.

కాంగ్రెస్ లో చేరిక

పట్టణంలోని నయానగర్‌లో పగిడిమర్రి మధన్ మోహన్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని తొగర్రాయి గ్రామానికి చెందిన 50 కుటుంబాలు హుజూర్‌నగర్ ఎమ్మెల్యే అభ్యర్థి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే అభ్యర్థి పద్మావతి రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో బుధవారం చేరారు.ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో గుండెపునేని ప్రభాకర్ రావు, పగిడిమర్రి మదన్మోహన్ ,వీరస్వామి ,గూడెం గోపి, బనగాని పుల్లయ్య ,వీరంకి వీరబాబు, గడ్డం వెంకటరెడ్డి, కంచర్ల సుధాకర్ రెడ్డి, కంచర్ల శ్రీనివాసరెడ్డి తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పద్మావతి రెడ్డి, పిసిసి డెలిగేట్ లక్ష్మీనారాయణ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు వంగవీటి రామారావు, మండల అధ్యక్షులు వరప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అండర్- 14 ఖోఖో క్రీడల్లో ఎంపికైన అన్నారం జెడ్పీహెచ్ఎస్ విద్యార్థినులు

నవతెలంగాణ -తుంగతుర్తి

ఒఒబాలికల అండర్-14 ఖో ఖో క్రీడల్లో అన్నారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థినిలు వీరబోయిన మౌనిక,ఉప్పుల సింధులు ఉమ్మడి నల్గొండ జిల్లాకు ఎంపికైనట్టు పాఠశాల ప్రధానోపాధ్యాయులు గురువయ్య తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 7న సూర్యాపేట జిల్లా కేంద్రంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్- 14 బాలికల ఖో ఖో పోటీల్లో జిల్లా స్థాయిలో మొదటి స్థానంలో నిలిచి ఉమ్మడి నల్గొండ జిల్లాకు ఎంపికైనట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా స్థాయికి ఎంపికైన మౌనిక,సింధులతో పాటు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు రియాజ్ లను గ్రామ సర్పంచ్ మిట్టగడుపుల అనోక్, ఎంపీటీసీ వంటల కృష్ణ, పాఠశాల చైర్మన్ లింగమల్లు, ప్రధానోపాధ్యాయులు గురువయ్య, ఉపాధ్యాయ బృందం బింగి లక్ష్మయ్య, నరేందర్, దేవేందర్, సోమయ్య ,పద్మ, లక్ష్మయ్య, తదితరులు ఘనంగా సన్మానించారు.

సంక్షేమ పథకాలే.. గాదరిని మళ్లీ గెలిపిస్తాయి

నవతెలంగాణ-తిరుమలగిరి



ఆరు దశాబ్దాల కాలంలో జరగని అభివృద్ధి కేవలం 9 ఏళ్లలోనే చేసి చూపించి మునుపెన్నడు లేని విధంగా సంక్షేమ పథకాలు తీసుకొచ్చి తుంగతుర్తి నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేసిన గాదరినే మళ్లీ గెలిపిస్తాయని తిరుమలగిరి మున్సిపాలిటీ మాలిపురం గ్రామ శాఖ యువ నాయకులు పోతరాజు అజయ్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కక్షలు హత్య రాజకీయాలతో అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న తుంగతుర్తి నియోజకవర్గాన్ని 9 ఏళ్లలో ఊహించని అభివృద్ధి చేసి చూపించారన్నారు. ఆధునిక పరిజ్ఞానం, నేటితరం, యువతరం అనుగుణంగా పరిపాలన సాగిస్తూ ముందుకు సాగుతూ తుంగతుర్తి నియోజకవర్గం రూపురేఖలు మార్చారన్నారు. అనునిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజా సంక్షేమాన్ని ఒకపక్క, ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలు మరోపక్క అమలు చేస్తూ ఒక తిరుగులేని యువనేతగా ఎదిగారన్నారు. తుంగతుర్తి మరోమారు ఇంకా మరిన్ని సంక్షేమ పథకాలతో ప్రగతి పథంలో ముందుకు సాగాలంటే అది గాదరి సారథ్యంలోనే జరుగుతుందని మూడోసారి ప్రజలు ఆశీర్వదించి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

సొంత గూటికి చేరిన సుమలత సుధాకర్



నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన ఘర్ వాపస్ కార్యక్రమంలో భాగంగా బీఆర్ఎస్ నుండి తిరిగి స్వంత పార్టీ అయిన కాంగ్రెస్ పార్టీ లోని చేరాఉ. తిరుమలగిరి మున్సిపాలిటీ 14వ వార్డు కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసిన అభ్యర్థి పత్తేపురం సుమలత- సుధాకర్ దంపతులు. వారిని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్సోజు నరేష్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పేరాల వీరేష్, కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తుంగతుర్తి నియోజకవర్గం లో బి ఆర్ ఎస్ పార్టీ అరాచకపు పాలనకు త్వరలోనే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారన్నారు. తుంగతుర్తి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గా ఎవరొచ్చినా పార్టీ గెలుపుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ గుగులోతు భాస్కర్, నాయకులు విశ్వేశ్వర్, యువజన కాంగ్రెస్ నాయకులు కంబాల రాకేష్, రసీదు, సోషల్ మీడియా కోఆర్డినేటర్ కొత్తపల్లి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

నామ ప్రవీణ్‌కు నివాళి

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 43 వ వార్డు కౌన్సిలర్ నామ అరుణ భర్త, నామ ప్రవీణ్ పది రోజుల క్రితం మరణించగా,బుధవారం దశ దిశ కర్మలో ప్రముఖ వైద్యులు డాక్టర్ వూర రామ్మూర్తి యాదవ్ ఆయన చిత్రపటానికి పూలు చల్లి నివాళులర్పించారు.అనంతరం వారి కుటుంబ సభ్యులకు ధైర్యంగా ఉండాలని ఓదార్పు చెప్పారు. నివాళులర్పించిన వారిలో మాజీ కౌన్సిలర్ గాజుల రంబాయమ్మ, తండు శ్రీనివాస్ గౌడ్, దాసరి రాములు, తదితరులు పాల్గొన్నారు.

బీఎస్పీకి మండల అధ్యక్షులు గుద్దేటి మధుసూదన్ రాజీనామా

నవతెలంగాణ-చివ్వేంల



చివ్వేంల మండల కేంద్రం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చివ్వేంల మండల బహుజన సమాజ్ పార్టీ అధ్యక్షులు గా రాజీనామా చేస్తున్నట్లు గుద్దేటి మధుసూదన్ ప్రకటించారు .బహుజన వాద సిద్ధాంతాల ఆకర్షణ కు గురై బహుజన వాద సిద్ధాంతం పై గౌరవం తో గత రెండు సంవత్సరల క్రితం బి ఎస్ పి రాష్ట్ర అధ్యక్షులు ఆర్ .ఎస్ ప్రవీణ్ కుమార్ సమక్షంలో పార్టీ లో చేరి, పార్టీ నిర్మాణం కోసం కృషి చేసానని , తన సేవలు గుర్తించిన నాటి జిల్లా కమిటీ తేదీ 27-09-2022 న మండల కమిటీ అధ్యక్షులు గా ఎన్నిక జరిగిందని తెలిపారు. కానీ గత రెండు నెలలు గా సూర్యాపేట నియోజకవర్గ పరిధిలో బహుజన వాద సిద్ధాంతానికి పూర్తి భిన్నంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్నారన్నారు. దీంతో రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలన



నవతెలంగాణ-ఆత్మకూర్ఎస్

మండలంలోని ఆత్మకూర్ గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధశారం జిల్లా వ్యవసాయ అధికారి రామారావు పరిశీలించారు. ఈ సంధర్బంగా ఆయన రైతులతో మాట్లాడుతూ రైతులందరూ దాన్యాన్ని 17 శాతం తేమ ఉండేవిధంగా ఆరబెట్టి మద్దతు ధర పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి దివ్య వ్యవసాయ విస్తరణ అధికారి శైలజ రైతులు పాల్గొన్నారు.

బీజేపీ, బీఆర్ఎస్‌లను ఓడించాలి

నవతెలంగాణ-గరిడేపల్లి

బీజేపీ, బీఆర్ఎస్‌లను ఓడించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఎస్కే.యాకూబ్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని కోనాయిగూడెం గ్రామంలో సిపిఎం పార్టీ ప్రాంతీయ జనరల్ బాడీ సమావేశం అంబటి బిక్షం అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 10న సీపీఐ(ఎం) అభ్యర్థి మల్లు లక్ష్మి నామినేషన్ వేస్తున్నారని పెద్ద ఎత్తున రాలి విజయవంతం చేయాలి కోరారు .జరుగుతున్న శాసనసభ ఎన్నికల్లో అవకాశవాదబీఆర్ఎస్ మతోన్మాద బీజేపీ లను ఓడించాలని కోరారు ధన బలానికి ,సామాజిక న్యాయానికి జరుగుతున్న ఈ పోరాటంలో ఎర్రజెండా ముద్దుబిడ్డలని శాసనసభకు పంపినట్లయితే ప్రజల గొంతుకై సభలో చర్చిస్తారని తలిపారు. ఈ కార్యక్రమంలో అంబటి బిక్షం , సైదిరెడ్డి రోశమ్మ , సైదులు, దుర్గయ్య ,వీరస్వామి, నాగేంద్ర, సైదమ్మ, నాగార్జున పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో భారీగా చేరికలు

నవతెలంగాణ-అర్వపల్లి



మండల కేంద్రంలోని జాజిరెడ్డిగూడెం ఇతర గ్రామాల నుండి కాంగ్రెస్ పార్టీలోకి కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ధరూర్ యోగానంద చర్యలు సమక్షంలో బుధవారం బి ఆర్ఎస్ వివిధ పార్టీల చెందిన పలువురు నాయకులు కార్యకర్తలు 200 మందికి పైగా కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు ధరూర్ యోగానందచార్యులు పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో మామిడి సత్యనారాయణ తాటిపాముల జలంధర్ రాజు మామిడి విజయ్ పలస నరసయ్య మురళి కోటమర సత్తయ్య అంజయ్య కుంభం యాగయ్య వాళ్ళ సైదులు తాడూరి నాగయ్య ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మీరెడ్డి రాజేందర్‌రెడ్డి ఉపాధ్యక్షులు నర్సింగ శ్రీనివాస్ గౌడ్ మోరపాక సత్యం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ప్రచారం

నవతెలంగాణ-పాలకీడు

మండల పరిధిలోని రావిపాడు, మహంకాళి గూడెం తదితర గ్రామాల్లో ఆ పార్టీ మండల నాయకత్వం బుధవారం ఎన్నికల ప్రచారాన్ని విస్తృతంగా నిర్వహించింది. మండలాధ్యక్షుడు అంజిరెడ్డి, పార్టీ మండల ఇన్చార్జ్ ధీరావత్ నవీన్ నాయక్ ల ఆధ్వర్యంలో గడపగడపకు తిరిగి పార్టీ మేనిఫెస్టో ని ప్రజలకు వివరించారు. వారు మాట్లాడుతూ కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో ప్రజలంతా సంతోషంగా ఉన్నారని, మరలా కెసిఆర్ ప్రభుత్వాన్ని బలపరచాలన్నారు. త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో హుజూర్‌నగర్ ఎమ్మెల్యే అభ్యర్థిగా శానంపూడి సైదిరెడ్డి కారు గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు జిల్లా స్వేత విజేయ్, నంబూరి క్రిష్ణారెడ్డి, కోటిరెడ్డి, పార్టీ మండల యూత్ నాయకుడు సతీష్, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు దేవిరెడ్డి వెంకట్ రెడ్డి,మండల ఉపాధ్యక్షులు తాటికొండ వెంకట్ రెడ్డి, ఎస్ టి సెల్ అధ్యక్షులు బండావత్ రామారావు, మహిళా అధ్యక్షురాలు ఉబ్బపల్లి మమత,పలు గ్రామాల సర్పంచ్ లు వివిధ గ్రామాల అధ్యక్షులు మండల నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఎన్ఎస్‌యూఐ జనరల్ సెక్రెటరీగా ఎల్లేష్



నవతెలంగాణ-మద్దిరాల

ఎన్ఎస్‌యూఐ జిల్లా జనరల్ సెక్రటరీగా రెడ్డిగూడెం గ్రామానికి చెందిన కూజ ఎల్లేష్ ను నియమించారు . ఈ సందర్భంగా ఎల్లేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం విద్యార్థుల సమస్యల మీద రాజీ లేని పోరాటం చేస్తున్న నా కార్యక్రమాలు నా నిబద్ధత గుర్తించి నియమించినందున సూర్యాపేట జిల్లా ఎన్ ఎస్ యు ఐ జనరల్ సెక్రటరీ గా నియమించిన రాష్ట్ర ప్రెసిడెంట్ బలమూరి వెంకట్ కి, జిల్లా అధ్యక్షులు కందుకూరి అంబెద్కర్ కి ,పార్టీ జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్ మద్దిరాల మండల కాంగ్రెస్ అద్యక్షులు ముక్కాల అవిలమల్లు కు కృతజ్ఞతలు తెలిపారు.



మూడు నామినేషన్లు దాఖలు

నవతెలంగాణ-తుంగతుర్తి

తుంగతుర్తి అసెంబ్లీ స్థానానికి ఎమ్మెల్యే అభ్యర్థులుగా మరో మూడు నామినేషన్లు దాఖలైనట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ ఇండిపెండెంట్ అభ్యర్థులుగా కొమ్ము జోహార్, కొంగరి మల్లయ్య తోపాటు యుగ తులసి పార్టీ తరపున బ్యాగాలి అనంతయ్య తమ నామినేషన్ పత్రాలను దాఖలు చేసినట్లు తెలిపారు. దీంతో ఇప్పటివరకు ఏడుగురు అభ్యర్థులు మొత్తం10నామినేషన్ పత్రాలను దాఖలు చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి యాదగిరిరెడ్డి, డిప్యూటీ తాసిల్దార్ హరిచంద్ర ప్రసాద్ లు పాల్గొన్నారు.

నవతెలంగాణ

కాంగ్రెస్ హయాంలోనే బడుగు బలహీన వర్గాల అభివృద్ధి

- కాంగ్రెస్ పార్టీ భువనగిరి ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి

నవతెలంగాణ-భువనగిరి రూరల్

తెలంగాణ రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాలు అభివృద్ధి చెందాలంటే కేవలం కాంగ్రెస్ పార్టీ హయాంలోని జరుగుతుందని కాంగ్రెస్ భువనగిరి ఎమ్మెల్యే అభ్యర్థి కుంభ అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం భువనగిరి పట్టణ కేంద్రంలో నామినేషన్ వేసిన సందర్భంగా సాయిబాబా గుడి నుండి భువనగిరి ర్యాలీలో భాగంగా స్థానిక వినాయక చౌరస్తాలో సమావేశం నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూబీఆర్ఎస్ పార్టీ హయాంలో పేద ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. ప్రతి ఇంటికి 6 గ్యారంటీ లు మేనిఫెస్టో ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్నారు. సీఎం కేసీఆర్ మాటలు విని మోసపోవద్దన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అన్ని వర్గాలకు అభివృద్ధి చెందుతారన్నారు. బునాదిగాని కాలువ ద్వారా రైతుల సాగునీరు అందించి ఆదుకుంటామన్నారు. గతంలో ఎంతో మంది మహనీయులు ఇక్కడి నుండి మహా మేధావులు, మహనీయులు పోటీ చేసి విజయం సాధించి అనేక అభివృద్ధి చేసి ప్రజల సహకరించాలని అన్నారు.కానీ ప్రస్తుతం ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడంలో విఫలమయ్యారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే జీఎస్టీ పనులు పూర్తిగా తొలగిస్తామని అన్నారు. చేనేత కార్మికుల్లో వెలుగులు నింపే విధంగా కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని అన్నారు. విద్యార్థుల బలిదానాలతో తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని యువత ఉద్యోగాలు లేక నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకుంటున్న సంఘటన ఉన్నాయని గుర్తు చేశారు. అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి, అనేక లక్షల కోట్లు స్కామ్ చేసిన ఘనత కేసిఆర్ ప్రభుత్వానికి దక్కుతుందని విమర్శించారు. జరిగే ఎన్నికలలో దేశంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడుతుందని ఆశాభావం వ్యక్తంచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ అధికారంలోకి వస్తే ఉమ్మడి నల్లగొండ జిల్లాతో పాటు భువనగిరి జిల్లా మరింత అభివృద్ధి జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి, తంగళ్ళపల్లి రవికుమార్, పోతం శెటి వెంకటేశ్వర్లు, పోత్నక్ ప్రమోద్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, వడి చెర్ల కృష్ణా యాదవ్, బీసుకుంట్ల సత్యనారాయణ, కృష్ణా రెడ్డి, అనంత రెడ్డి, నూతి రమేష్ రాజు, మచ్చ నర్సింహా, ఈరపాక నరసింహులు పాల్గొన్నారు.

ఆలేరు ప్రజలు ఆశీర్వదించండి

- నామినేషన్‌కు భారీసంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయండబీర్ల ఐలయ్య



నవతెలంగాణ-యాదగిరిగుట్ట

ఆలేరు కాంగ్రెస్ అభ్యర్థిగా తాను బరిలో ఉంటున్నానని గురువారం నామినేషన్ వేస్తున్నానని తన ను ఆశీర్వదించి నామినేషన్ కార్యక్రమానికి వేలాదిగా తరలి వచ్చి విజయవంతం చేయాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కాంగ్రెస్ ఆలేరు అభ్యర్థి బీర్ల ఐలయ్య కోరారు.బుధవారం గుట్టలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ నియోజకవర్గ కేంద్రంలో చేపట్టే నామినేషన్ కార్యక్రమానికి వేలాదిగా తరలిరావాలని విజ్ఞప్తి చేశారు.మధ్యాహ్నం నామినేషన్ అనంతరం భారీ ర్యాలీ ఉంటుందని తాహసిల్దార్ కార్యాలయం నుండి సాయిబాబా ఆలయం వరకు ర్యాలీ నిర్వహించి అక్కడే భారీ బహిరంగ సభను ఏర్పాటు చేస్తున్నామన్నారు.ఈ సభకు ముఖ్య అతిథులుగా ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ,మాజీ ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి, మాజీ మంత్రి మోత్కుపల్లి నరసింహులు ,తీన్మార్ మల్లన్న సిపిఐ నాయకులు పలువురు ప్రముఖులు పాల్గొంటారన్నారు.ఈ సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి ,మాజీ జెడ్పిటిసి మర్రి కృష్ణారెడ్డి ,సింగిర్తి మల్లేశం ఎంఎ ఎజాజ్ బందరాపు బిక్షపతితదతరులు పాల్గొన్నారు లికాంగ్రెస్లో చేరికలులి ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీలో చేరికల పర్వం కొనసాగుతోంది. బుధవారం పార్లమెంట్ కాంగ్రెస్ ఇంచార్జ్ శ్రీనివాస్ మానే అసెంబ్లీ ఇన్‌చార్జి ఆర్కే పాటిల్, కాంగ్రెస్ నాయకురాలు రవళి, సమక్షంలో యాదగిరిగుట్ట మండలం మైలార్ గూడెం పట్టణంలోని గణేష్ నగర్ అంగడి బజార్ ,రామాజీపేట, ఆలేరు మండలం కొలనుపాక, సాయి గూడెం, సారాజుపేట, బొమ్మలరామారం మండలం తిమ్మాపురం, గోవింద తండా, రాజపేట మండలం నరసాపూర్ పాముకుంట, తుర్కపల్లి మండలం వెంకటాపురం ,గ్రామాల నుండి పెద్ద ఎత్తున కాంగ్రెస్‌లో చేరారు.వారికి కండువాలో కప్పి పార్టీలో కి ఆహ్వానించారు.చేరిన వారిలో రామాజీపేట ఉపసర్పంచ్ శేఖర్ రెడ్డి సారాజుపేట మాజీ సర్పంచ్ కృష్ణమూర్తి కంటి రాములు బేజారపు రవి ,పాము కుంట సర్పంచ్ చిందం నర్సమ్మ వార్డు సభ్యులు ఉన్నారు.

కాంగ్రెస్ తోనే బడుగు బలహీన వర్గాల అభివృద్ధి సాధ్యం

యాదగిరిగుట్ట రూరల్:కాంగ్రెస్ తోనే బడుగు బలహీన వర్గాల అభివృద్ధి సాధ్యమని కాంగ్రెస్ అభ్యర్థి బీర్ల ఐలయ్య అన్నారు. బుధవారం, యాదగిరిగుట్ట పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రామాజీపేట, మైలారి గూడెం గ్రామాల నుంచి పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ గ్రామాలలో నెలకొన్న సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు క్షణాల్లో పరిష్కారం అయ్యేది, కొత్త పెన్షన్ల దరఖాస్తులు క్షణాల్లో పరిష్కారం అయ్యేవని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో కొత్త రేషన్ కార్డులు ఊసే లేదన్నారు. పార్టీ లో చేరిన వారు రామాజీపేట గ్రామ ఉపసర్పంచ్ విరవెల్లీ చంద్ర శేఖర్ రెడ్డి, రెండవ వార్డు నెంబర్ దయ్యాల లత వెంకటేష్, బి ఆర్ ఎస్ సీనియర్ నాయకుడు అరె యాదగిరి, అరె మధు, కోల కొమురయ్య, కో ఆప్షన్ సభ్యులు మంచాల విజయ లక్ష్మి చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు కుండే సిద్దులు, ఉపాధ్యక్షులు నరేష్, యూత్ అధ్యక్షుడు కృష్ణ స్వామి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీకి గిరిజనుల నీరాజనాలు



నవతెలంగాణ-దేవరకొండ

దేవరకొండ నియోజకవర్గం లో గిరిజనులు కాంగ్రెస్ పార్టీకి నిరాజనాలు పలుకుతున్నారని కాంగ్రెస్ అభ్యర్థి నేనావత్ బాలునాయక్ అన్నారు. బుధవారం దేవరకొండ మండలం ఉమ్మడి మైనంపల్లి గ్రామపంచాయతీ లోని సక్రు తండా, బండమీది తండ, మైనంపల్లి, మర్రి చెట్టు తండా, బుడ్డోని తండాలో కాంగ్రెస్ అభ్యర్థి బాలునాయక్ ప్రచారం నిర్వహించారు. గ్రామాల ప్రజలు బాలు నాయక్ ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సి పి ఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సిహ్మారెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సిహ్మ, ఎంపీపీ నల్లగాసు జాన్ యాదవ్, రైతు బందు అధ్యక్షులు సిరాందాస్ కృష్ణయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ వడ్త్యా దేవేందర్ నాయక్, సి పి ఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లా దేవేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు లోకసాని శ్రీధర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రుక్మారెడ్డి, మైనంపల్లి ఎంపీటీసీ కొర్ర గౌతమి రాంసింగ్, కొర్ర తాండ సర్పంచ్ రామావత్ సీత్యానాయక్ పాల్గొన్నారు.

జంపు జిలానీలు మాత్రమే వలస వెళ్తారు

- డీసీసీబీ చైర్మెన్ గొంగిడి మహేందర్‌రెడ్డి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

నిబద్ధతలేని వారు, జంపు జలానీలు ఒకరిద్దరు మాత్రమే కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని, ఉమ్మడి నల్లగొండ జిల్లాడీసీసీబీ చైర్మెన్ గొంగిడి మహేందర్ రెడ్డి అన్నారు. ఆలేరు పాలసీతలీకరణ కేంద్రంలో బుధవారం మాజీ శాసనసభ్యులు బూడిద బిక్షమయ్యగౌడ్ తో కలిసి బీఆర్ఎస్ ముఖ్య నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు వలసలు సహజమన్నారు. పార్టీ పై పూర్తి విశ్వాసం, నిబద్ధత కలిగిన వారు పార్టీలోనే ఉన్నారని పేర్కొన్నారు. ఆనున్న శాసనసభ ఎన్నికల్లో కార్యకర్తలు నాయకులు కలిసికట్టుగా పనిచేసే ఎమ్మెల్యే గొంగిడి. సునీత గేలిపెంచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మదర్ డైరీ చైర్మన్, లింగాల.శ్రీకర్ రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ పోరెడ్డి. శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ వస్పరి. శంకరయ్య, బీఆర్ఎస్ మండల,పట్టణ అధ్యక్షులు గంగుల శ్రీనివాస్, పుట్ట.మల్లేశం,మండల సెక్రెటరీజనరల్, రచ. రాంనర్సయ్య, సర్పంచులు కోటగిరి.పండరి, ఎగ్రెడ్డి మహేందర్ రెడ్డి, బండ. పద్మ పర్వతాలు, ఎఎంసీ డైరెక్టర్లు పాసికంటి. శ్రీనివాస్ ,కొరుకొప్పుల.కిష్టయ్య, పత్తి.వెంకటేష్, మొరిగాడి వెంకటేష్, బీఆర్ఎస్ ముఖ్యులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు జూలకంటి పరామర్శ

నవతెలంగాణ-మిర్యాలగూడ



మిర్యాలగూడ పట్టణంలోని 43 వ వార్డు సీతారాంపురంలో కృష్ణయ్య మృతి చెందడంతో మృతి దేహాన్ని సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి జూలకంటి రంగారెడ్డి సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి మృతి చెందిన గంజి రాజేష్ కుటుంబాన్ని పరామర్శించారు ఆ రెండు కుటుంబాలకు కొంత మేరకు ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, నాయకులు రేమిడల పరుశురాములు, వెంకటయ్య, చారి, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

అభివృద్ధికి ఆకర్షితులై చేరికలు

- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి

నవతెలంగాణ -హుజూర్ నగర్



హుజూర్ నగర్ నియోజకవర్గం లోను , తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్ పార్టీ చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై పలువురు ఇతర పార్టీల నుండి బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి అన్నారు. బుధవారం తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు ఉస్మానియా యూనివర్సిటీ పీహెచ్డీ స్కాలర్ టీడీపీ నల్లగొండ పార్లమెంటరీ అధికార ప్రతినిధి సోమ గాని నరేందర్ గౌడ్ బీఆర్ఎస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. అదేవిధంగా చింతలపాలెం మండలం వజినేపల్లి గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీకి చెందిన కార్యకర్తలు హుజూర్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోని ఎనిమిదవ వార్డు గోవిందపురం కౌన్సిలర్ చిలకబ త్తిని సౌజన్య ఆధ్వర్యంలో మరికొంతమంది బీఆర్ఎస్‌లో చేరినట్లు తెలిపారు.నియోజకవర్గంలో గత నాలుగున్నర సంవత్సరాలుగా తాను చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలు గమనిస్తున్నారని కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లి వివరించాలన్నారు. రానున్న ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో తాను గెలుస్తానని ధీమా వ్యక్తం చేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా బీఆర్ఎస్ పార్టీకి మంచి స్పందన ఉందన్నారు.

'అన్ని వర్గాల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం'



నవతెలంగాణ- హుజూర్‌నగర్‌టౌన్

రాష్ట్రంలో అన్ని వర్గాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ పాలనతోనే సాధ్యమని నల్గొండ పార్లమెంటు సభ్యులు నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం హుజూర్ న గర్ పట్టణంలోని 11వ వార్డు 227వ బూత్ లో పార్టీ ఎన్నికల కార్యాలయం ను ప్రారంభించారు. అదేవిధంగా బిఆర్ఎస్ నుండి పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి కండు వాలతో ఆహ్వానించారు . అనంతరం ఆయన మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ అగ్రవర్ణాలలో ఉన్న పేదలందరికీ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల ద్వారా లబ్ధి పొందుతారన్నారు. నియోజకవర్గంలో ఉన్న పతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాలు అందే విధంగా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసే విధంగా అహర్నిశలు ప్రజా శ్రేయస్సు కోసం పనిచేస్తానని తెలిపారు .ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున్, రాష్ట్ర ఐఎన్టీయూసీ ప్రధాన కార్యదర్శి ఎరగాని నాగన్న గౌడ్, నాయకులు గల్లా వెంకటేశ్వర్లు, అరుణ్ కుమార్ దేశ్ ముఖ్, ఎండి నిజాముద్దీన్, దొంగరి వెంకటేశ్వర్లు, దొంతగాని శ్రీనివాస్ , కష్టాల శ్రావణ్ కుమార్ తేజా వత్ రాజా, పశ్య వెంకట్ రెడ్డి, పులిచింతల అంజిరెడ్డి, ఆదర్ల శ్రీనివాస్ రెడ్డి , ఆయిల వెంకన్న గౌడ్, మేళ్లచెరువు ముక్కంటి, సైదా మేస్త్రి ,జక్కుల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

' అభివృద్ధి ,సంక్షేమ పథకాలే బీఆర్ఎస్‌ను గెలిపిస్తాయి'



నవతెలంగాణ-వలిగొండ రూరల్

వచ్చే అసంబ్లీ ఎన్నికల్లో సీఎం కేసీఆర్ చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తాయని ఆపార్టీ రాష్ట్ర నాయకుడు జిట్టా బాలకృష్ణారెడ్డి అన్నారు.బుధవారం ఆయన రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న పైళ్ల శేఖర్ రెడ్డి గెలుపుకై చేస్తున్న ప్రచారంలో భాగంగా శ్రీ మత్స్యగిరి లక్ష్మీ నరసింహస్వామి వారిని దర్శించికొని ప్రత్యేక, పూజలు నిర్వహించి అనంతరం మండలంలోని వేములకొండలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల వేసి ఇంటంటికి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం ముద్దాపురంలో ప్రచారం నిర్వహించి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో ముచ్చటగా మూడోసారి అధికారం చేపట్టి దక్షిణాది రాష్ట్రాలో మొదటి సారిగా చరిత్ర తిరగరాయబోతున్నదని, ముఖ్యమంత్రి కేసీఆర్ పథకాల మీద ప్రజలకు నమ్మకముందని, రాబంధుల పార్టీ కాంగ్రెస్ దాని పప్పులేమి తెలంగాణలో ఉడకవని, అసత్య ప్రచారాలను, అపోహలు నమ్మి మోస పోద్దని ఓటర్లకు హితవు పలికారు. కారు గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పైళ్ల రాజవర్ధన్ రెడ్డి, కసిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి , సుర్కంటి వెంకట్ రెడ్డి, పనుమటి మమత నరేందర్ రెడ్డి, తుమ్మల వెంకట్ రెడ్డి, ముద్దసాని కిరణ్ రెడ్డి, బోడ లక్ష్మి బాలయ్య, సామ రాంరెడ్డి, ఆకుల వెంకన్న, ఎలిమినేటి జంగారెడ్డి, కొమిరెల్లి సంజీవరెడ్డి, కీసర్ల సత్తిరెడ్డి, మొగుళ్ల శ్రీనివాస్, ఏనుగు అంజిరెడ్డి, సోలిపురం సాగర్ రెడ్డి, కుసంగి రాములు, ఎడ్ల నిరంజన్ రెడ్డి,కేశిరెడ్డి జనార్ధన్ రెడ్డి, దేగల పాండరి, రత్నయ్య తదితరులు పాల్గొన్నారు.

మతోన్మాద బీజేపీ ,నియంతృత్వ బీఆర్ఎస్‌ను ఓడించండి

- మల్లు లక్ష్మీని గెలిపించండి

నవతెలంగాణ- పాలకీడు



మతోన్మాద బిజెపి ని, నియంతృత్వ పాలన చేస్తున్న బీఆర్ఎస్ పార్టీలను గద్దె దించాలని పాలకీడు మండల సీపీఐ(ఎం) పిలుపునిచ్చింది. బుధవారం మండల కేంద్రంలో ఆ పార్టీ సీనియర్ నాయకుడు మిషన్ నరసింహ అధ్యక్షతన మండల సమావేశం నిర్వహించారు.ఈనెల 10వ తేదీన భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం పనిచేసిన వీర వనిత, తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం వారసత్వాన్ని అందుకొని, పేదల పక్షాన బహుజనల పక్షాన మహిళల పక్షాన రాష్ట్రవ్యాప్తంగా పోరాడుతున్న సిపిఎం పార్టీ హుజూర్నగర్ అసెంబ్లీ అభ్యర్థిగా మల్లు లక్ష్మి నామినేషన్ వేస్తున్నారు. ఈ కార్యక్రమానికి వేలాదిగా ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజాతంత్ర వాదులు, ప్రజాస్వామ్యవాదులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఆ పార్టీ మండల కార్యదర్శి అనంత ప్రకాష్ కోరారు.ఈ దేశంలో బీజేపీ అధికారంలోకి వచ్చాక మతోన్మాదాన్ని పెంచి పోషిస్తూ ప్రభుత్వ సంస్థలను అప్పనంగా ఆదాని అంబానీలకు దోచిపెడుతున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో నీళ్లు, నిధులు, నియామకాలు అంశంపైనే ఉద్యమాలు జరిగి తెలంగాణ ఏర్పడిందని, ఈ రోజున తెలంగాణలో నిధులు లేవు నియామకాలు లేవు ,ఉద్యోగాలు లేవు తెలంగాణను అప్పుల రాష్ట్రంగా మార్చారన్నారు. అందుకే ఈ రాష్ట్రంలో బీజేపీ, బీఆర్ఎస్ ను ఓడించాలని, నిరంతరం ప్రజా సమస్యల ఎజెండాగా,పేద, బడుగు బలహీన వర్గాల కోసం నిరంతరం పోరాడుతున్న సిపిఎం పార్టీ తరఫున పోటీ చేస్తున్న మల్లు లక్ష్మి ని గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ పగడాల మట్టేష్, సిపిఎం మండల నాయకులు దిద్దకుంట్ల పురుషోత్తం రెడ్డి, మాతంగి ఏసురత్నం,ఆర్లపూడి వీరభద్రం, నన్నెపంగా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎవరెన్ని కుట్రలు చేసినా మూడోసారి విజయం నాదే

- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సునీత

నవతెలంగాణ-రాజాపేట



రానున్న ఎన్నికల్లో నాపైన ఎవరు ఎన్ని కుట్రలు చేసినా మూడోసారి విజయం తనదేనని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునీత పేర్కొన్నారు. బుధవారం రాజపేట మండలంలోని రఘునాథపురం, చల్లూరు, బేగంపేట, రేణిగుంట, రాజాపేట, నర్సాపురం, పాముకుంట, సింగారం తదితర గ్రామాల్లో జరిగిన ప్రచారంలో భాగంగా ప్రసంగించి మాట్లాడారు. భారతదేశంలో ఎక్కడ లేని విధంగా అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత కేసిఆర్ కి దక్కుతుందని తెలిపారు. ఆలేరును ఐదువేల కోట్లతో అభివృద్ధి చేశానని తెలిపారు. రాజాపేట లో బీసీ గురుకుల పాఠశాలను ఏర్పాటు చేశానని తెలిపారు. రైతుబంధు రైతు బీమా కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్, కెసిఆర్ కిట్టు, న్యూట్రిషన్ ఫుడ్, రైతులకు 24 గంటల ఉచిత కరెంటు ఏర్పాటు చేసిన ఘనత కేసీఆర్కే దక్కిందని తెలిపారు. రాజాపేటకు జూనియర్ కాలేజీలో ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. మరొకసారి ఆశీర్వదించి అభివృద్ధిని కొనసాగించాలని కోరారు. రాజాపేట నుండి యాదగిరిగుట్ట రోడ్డు మంజూరు చేసి రెండు సంవత్సరాలు కావస్తుందని కాంట్రాక్టర్ ముందుకు రావడంలేదని తెలిపారు. రోడ్డు విషయంలో నాదే తప్పని క్షమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ మోత్కుపల్లి జ్యోతి ప్రవీణ్ ఎంపీపీ గోపగాని బాలమణియాదగిరి గౌడ్, మదర్ డైరీ డైరెక్టర్లు చింతలపూరి వెంకటరామిరెడ్డి, గొల్లపల్లి రాంరెడ్డి ,ఆర్కాల గాలి రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కంచర్ల శ్రీనివాస్ రెడ్డి, సంధిలా భాస్కర్ గౌడ్ , పీఏసీఎస్ చైర్మెన్ భాస్కర్ రెడ్డి, బూరుగు భాగ్యమా నర్సిరెడ్డి, రాఘవరెడ్డి, మధుసూదన్ రెడ్డి, ప్రమోద్ సింగ్, గొడుగు రాజు, మోత్కుపల్లి నవీన్ ,పంబ కరుణాకర్, లేగల శ్రీలత, తిరుపతిరెడ్డి, గోపిరెడ్డి, పల్లె సంతోష్, కటకం స్వామి, రేగు సిద్ధులు ,కరుణాకర్ రెడ్డి ,ధర్మేందర్ సింగ్, చెరుకు విజయ కనకయ్య పాల్గొన్నారు.

అవకాశవాదుల్ని ఓడించండి

- సీపీఐ(ఎం) మునుగోడు అభ్యర్థి దోనూరి నర్సిరెడ్డి



నవతెలంగాణ-మునుగోడు

అవకాశవాద రాజకీయ అభ్యర్థులను ఓడించి పేద ప్రజల పక్షాన ప్రశ్నించే గొంతులను గెలిపించాలని సీపీఐ(ఎం) మునుగోడు నియోజకవర్గ అభ్యర్థి దోనూరి నర్సిరెడ్డి కోరారు. బుధవారం మండల కేంద్రంలోని సీపీఐ(ఎం) కార్యాలయంలో ఏర్పాటు చేసిన నియోజకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ప్రజలకు చెందాల్సిన పకృతి సంపదను పెట్టుబడుదారులకు చౌక ధరల్లో కట్టబెట్టిందని, పెట్టుబడుదారులు యథేచ్ఛగా ధరలు అధికంగా పెంచి ప్రజల నడ్డి విరుస్తున్నారన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కమ్యూనిస్టులకు కంచుకోటగా పేరుగాంచిన నల్లగొండ ను ఎర్రగొండ గా చెప్పుకునే విధంగా మహనీయులు చేసిన పోరాటాలను స్ఫూర్తిగా తీసుకొని వచ్చే ఎన్నికల్లో కమ్యూనిస్టుల బలం నిరూపించుకునే సమయం ఆసన్నమైందని అన్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో మళ్లీ ఎర్రజెండా రాజ్యం కోసం సిపిఎం ప్రకటించిన అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి కమ్యూనిస్టు కార్యకర్త ప్రత్యర్థులకు దీటుగా గెలుపు కోసం కృషి చేయాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండ శ్రీశైలం, యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండారి నరసింహ, మండల కార్యదర్శులు నాంపల్లి చంద్రమౌళి, మిర్యాల భరత్, మోగుదాల వెంకటేశం, ఏర్పుల యాదయ్య, కర్నాటి వెంకటేశం, మండల కమిటీ సభ్యులు చాపల మారయ్య, వరుకుప్పల ముత్యాలు, బొట్ట శివ, వేముల లింగస్వామి, సాగర్ల మల్లేష్ పాల్గొన్నారు.

కమ్యూనిస్టులు లేని చట్ట సభలు విగ్రహాలులేని దేవాలయాలు

- కమ్యూనిస్టుల ప్రభావం తగ్గబట్టే అప్రజాస్వామిక పాలన
- నిత్యం ప్రజల గురించే ఆలోచించే కామ్రేడ్లను ఆదరించండి
- 10న కోదాడలో సీపీఐ(ఎం) అభ్యర్థి మట్టి పెళ్లి సైదులు నామినేషన్
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి



నవతెలంగాణ- కోదాడరూరల్

కమ్యూనిస్టులులేని చట్ట సభలు విగ్రహాలులేని దేవాలయాలుగా మారాయని, ప్రజల గురించి ఆలోచించే వారే లేరని, సరైన చట్టాలు తీసుకురావడం లేదని, కమ్యూనిస్టుల ప్రాభల్యం తగ్గడం వల్లే ప్రజాస్వామ్యానికి తీవ్రమైన విఘాతం కలుగుతోందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని సుందరయ్య భవన్ నిర్వహించిన సిపిఎం పార్టీ నియోజకవర్గస్థాయి సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడారు. కమ్యూనిస్టుల ప్రాతినిధ్యం ఉన్నప్పుడు చట్ట సభలు ఇలా ఉండేవి కావన్నారు. కమ్యూనిస్టుల ప్రాభల్యం తగ్గిన నాటినుంచి దేశంలో, రాష్ట్రంలో అరాచక, అప్రజాస్వామిక పాలన సాగుతోందని అన్నారు. నిత్యం ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఆలోచించే కమ్యూనిస్టులను ప్రజలు ఆదరించాలన్నారు. ఈ నినాదంతోనే ఈ ఎన్నికల్లో ప్రజల్లోకి వెళు న్నామన్నారు. కమ్యూనిస్టులు బలహీన పడితే దేశం అథోగతి పాలవుతుందని, అరాచకం రాజ్యమేలుతుందని స్పష్టం చేశారు. ఎర్రజెండానే పీడిత ప్రజల పక్షాన పోరాడుతుందన్నారు. ఏ పార్టీ కూడా ప్రజల గురించి ఆలోచించరన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ప్రతిపక్ష పార్టీల ప్రభుత్వాలను ఇబ్బందిపెట్టే చర్యలకు పాల్పడుతోందన్నారు. మతో న్మాదులతోనే మన పోరాటమన్నారు. ఈ నేపథ్యంలో మునుగోడు అసెంబ్లీ ఎన్నికల్లో మతోన్మాద పార్టీ బీజేపీని ఓడించేందుకు బీఆర్ఎస్‌తో కలిసి పనిచేసి సీపీఐ(ఎం) తన లక్ష్యాన్ని నెరవేర్చుకుందన్నారు. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో సీపీఐ(ఎం) జిల్లావ్యాప్తంగా కోదాడ, హుజూర్ నగర్ స్థానాల్లో ఒంటరిగానే పోటీకి దిగుతుందన్నారు. పార్టీ తరపున పోటీలో ఉన్న అభ్యర్థులకే ఓట్లు వేసి మన సత్తా ఏంటో చూపించుకుందామన్నారు. అలా కాకుండా మనం గెలిచే అవకాశం లేదని పలానా పార్టీ అభ్యర్థి ఓడిపోవాలని, పలానా పార్టీ అభ్యర్థి గెలవాలని ఓట్లను వేరొకరికి వేయడం వల్ల మన బలం తగ్గటానికి కారణమవుతుందన్నారు. నిరంతరం శ్రామికవర్గం, ప్రజల సమస్యలపై ఉద్యమించే మన అభ్యర్థుల గెలుపునకు విశ్రమించ కుండా కృషి చేయాల్సిన అవసరముందన్నారు. 10న కోదాడ అసెంబ్లీ స్థానానికి సీపీఐ(ఎం) అభ్యర్థి మట్టిపెళ్లి సైదులు నామినేషన్ వేస్తున్నట్లు తెలిపారు. ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బుర్రి శ్రీరాములు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఆ పార్టీ కోదాడ అసెంబ్లీ అభ్యర్థి మట్టి పెళ్లి సైదులు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, మేదరమట్ల వెంకటేశ్వర రావు, జిల్లా కమిటీ సభ్యులు జె నరసింహా రావు,బెల్లంకొండ సత్యనారాయణ, దేవర వెంకట్ రెడ్డి, మిట్ట గడుపుల ముత్యాలు, బెల్లంకొండ వెంకటేశ్వర్లు, మునగాల మోతే అనంతగిరి కోదాడ రూరల్ చిలుకూరు పార్టీ మండల కార్యదర్శిలు చందా చంద్రయ్య, ముల్కూరి గోపాల్ రెడ్డి, రాపోలు సూర్యనా రాయణ,బ్రహ్మయ్య,నాగటి చిన్న రాములు, నాయకులు వేనేపల్లి వెంకటేశ్వర రావు, గుంటగాని యేసు తదితరులు పాల్గొన్నారు.

గత పాలకుల కాలంలో అభివృద్ధి శూన్యం

- ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్

నవతెలంగాణ-నూతనకల్



68 సంవత్సరాలాగా గత పాలకులు చేసిన అభివృద్ధి శూన్యమని తాను 9 సంవత్సరాల లో చేసిన అభివృద్ధిని చూసి ఆశీర్వదించి ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని తుంగతుర్తి బీఆర్ఎస్ అభ్యర్థి గాదరి కిషోర్ కుమార్ అన్నారు బుధవారం మండల పరిధిలోని బక్క హెమ్లు , తండా, టేక్యా తండా, సొమ్లా తండా, తాళ్ల సింగారం ఎడవెల్లి వెంకేపల్లి, చిల్పకుంట్ల ఎర్రపహాడ్, గ్రామాలలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో పాల్గొని మాట్లాడుతూ గత పాలకుల కాలంలో నియోజకవర్గం సాగునీరు లేక మారిందని తాను శాసనసభ సభ్యునిగా ఎన్నికైన తర్వాత గోదావరి జలాలతో గ్రామంలోని అన్ని చెరువుల కుంటలు నింపి లక్షల ఎకరాలకు నీటిని అందించానని తెలిపారు. సీఎం కేసీఆర్ గత ఎన్నికలలో వాగ్దానం చేసిన పథకాలనే కాకుండా వాగ్దానం చేయని పథకాలను కూడా అమలు చేసిన ఘనత దేశంలో కేసీఆర్‌కే దక్కిందనానరు. దేశంలో ఎక్కడా లేనివిధంగా రైతుబంధు రైతు బీమా ,రుణమాఫీ ,దళిత బంధు గృహలక్ష్మి బిసి బంధు ,కులాల అభివృద్ధి కోసం యాదవులకు గొర్రెల పంపిణీ రజక నాయీబ్రాహ్మణులకు ఉచిత విద్యుత్ సరఫరా వంటి అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలుచేసి రాష్ట్ర ప్రజల సమగ్ర అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నామని అన్నారు గతంలో నియోజకవర్గ కక్షలు రక్తపాతంతో ఉన్న ఈ ప్రాంతం సమగ్రంగా అన్ని రంగాలలో అభివృద్ధి చెందిందన్నారు. అభివృద్ధిని చూసి ఆశీర్వదించి మూడోసారి గెలిపించి రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా కేసీఆర్‌ను చేయాల్సిన బాధ్యత నియోజకవర్గ ప్రజలందరికీ ఉందని గుర్తు చేశారు .ఈ కార్యక్రమంలో ఎంపీపీ భూరెడ్డి కళావతి సంజీవరెడ్డి జెడ్పిటిసి కందాల దామోదర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ కనకటి వెంకన్న వైస్ ఎంపీపీ జక్కి పరమేష్ బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మున్న మల్లయ్య , మండల ప్రధాన కార్యదర్శి బత్తుల సాయిలు గౌడ్ సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు చూడు లింగారెడ్డి వివిధ గ్రామాల సర్పంచులు కొంపెల్లి రామ్ రెడ్డి, కొచ్చర్ల బాబు ,పాతులోతు రంగమ్మ, గుగులోతు శంకర్ నాయక్, మాతంగి సోమలక్ష్మి ఎల్లయ్య ఎంపీటీసీలు గాడిదల రజితలింగరాజు మార్కెట్ కమిటీ డైరెక్టర్ గాజుల తిరుమల రావు గ్రంథాలయ మండల చైర్మన్ మట్టపల్లి గంగయ్య, బి అర్ ఎస్ నాయకులు పన్నాల సైదిరెడ్డి బిక్కి బుచ్చయ్య గౌడ్, ఆయా గ్రామ శాఖల అధ్యక్షులు కార్యదర్శులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల మద్దతు నాకే

- బహుజన రాజ్యాధికారం కోసం ప్రజల ఎదురు చూపులు
- ప్రజల ఆశీర్వాదంతో తప్పక గెలుస్తా
- నామినేషన్ అనంతరం మీడియాతో వట్టే జానయ్య యాదవ్

నవతెలంగాణ-సూర్యాపేట

సూర్యాపేట నియోజకవర్గ ప్రజల మద్దతు తనకే లభిస్తుందని ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలుస్తానని బిఎస్పీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టే జానయ్య యాదవ్ అన్నారు.బుధవారం స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో ఎమ్మెల్యే అభ్యర్థిగా బిఎస్పి పార్టీ తరఫున నామినేషన్ దాఖలు చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. నియోజక వర్గ ప్రజలు తన గెలుపును ఆకాంక్షిస్తున్నారని తెలిపారు.సూర్యాపేట సంపదను దోచుకుని మంత్రి జగదీశ్ రెడ్డి బడుగు బలహీన వర్గాలను చిన్న చూపు చూశారని ఆవేదన వ్యక్తం చేశారు.రోడ్డు మరమ్మతుల పేరుతో నాలుగున్నర సంవత్సరాల పాటు వ్యాపారం చేసుకునే వారిని తీవ్ర ఇబ్బందుల గురి చేశారని విమర్శించారు. ఆర్యవైశ్య వ్యాపారులు పన్నులు కట్టాలని ఇండ్లకు తాళాలు వేసిన సంఘటనలు ఉన్నాయని అన్నారు. బీఎస్పీ పార్టీ గెలిస్తే వారి ఇబ్బందులు తొలిగి పోతాయని పేర్కొన్నారు.బహుజనులంతా ఏకమై ఓటు ఆయుధంతో ఈ దొరల పాలనకు సరైన బుద్ధి చెప్పాలని సూచించారు.బహుజన పార్టీ ఎమ్మెల్యేగా గెలుపొందితే నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంతోపాటు వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

నామినేషన్ కి ముందు పూజలు

నామినేషన్ కు ముందు వట్టే జానయ్య యాదవ్ గాంధీ నగర్ ప్రాంతంలోని పెద్దమ్మ తల్లి దేవాలయం, పట్టణంలోని అయ్యప్ప స్వామి ఆలయాల్లో కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వేదమంత్రాలతో పూజలు నిర్వహించి ఆశీర్వాదం అందించారు. అనంతరం పార్టీ



కార్యాలయంలో ముస్లిం మత పెద్దల తో దువా కార్యక్రమం, క్రిస్టియన్ ఫాదర్ ద్వారా ప్రార్థన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బిఎస్పీ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి వట్టే రేణుక యాదవ్, బిఎస్పి పార్టీ పట్టణ అధ్యక్షులు గండూరి కృపాకర్, కౌన్సిలర్లు గండూరి పావని కృపాకర్, ధరావత్ నీలాభాయి లింగ నాయక్, గండూరి రాధిక రమేష్, ఎక్స్ ఎంపీపీ బక్యా కాంత ,సర్పంచులు కేశబోయిన మల్లయ్య, బోడబట్ల కవిత శీను, ఎంపిటిసిలు చెరుకు ఇందిర శ్రీనివాస్, ఉప్పుల మల్లయ్య యాదవ్, మాజీ సర్పంచులు సోమ గాని లింగస్వామి, నాగేశ్వరరావు, మాజీ ఎంపిటిసిలు మట్టపల్లి ఉమా శ్రీనివాస్, సుర పద్మ వెంకన్న, మైనార్టీ సెల్ నాయకులు ఎస్కే చాంద్ పాషా, మీర్ అక్బర్, బి.ఎస్.పి నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం)ను గెలిపించండి

నవతెలంగాణ-భువనగిరి



కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో వారి అండగా ఉంటున్న సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి కొండమడుగు నరసింహ అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ మున్సిపల్ యూనియన్ అధ్యక్షులు మాయ కృష్ణ కోరారు. బుధవారం ఆ పార్టీ అభ్యర్థి కొండమడుగు నరసింహను గెలిపించాలని కోరుతూ మున్సిపల్ కార్మికులతో మాట్లాడారు. కార్మికుల సమస్యలు పరిష్కరించడం కోసం నిరంతరం సీపీఐ(ఎం), సీఐటీయూ పోరాడుతుందన్నారు. మార్కెట్లో నిత్యావసర ధరలు పెంచుకుంటూ పాలకులు రాజ్యపాలన చేస్తున్నారన్నారు. ప్రజలకు విద్యా వైద్యం దూరం చేస్తూ వారిని బానిసలుగా పని చేయించుకుంటున్నారని ఆవేదన వ్యక్తపరిచారు. ఈ ప్రచార కార్యక్రమంలో కొండయ్య రాములు, వెంకటేష్, వర్మ కుమారి, సత్యమ్మ కార్మికులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక

నవతెలంగాణ- రాజపేట

మండలంలో రోజురోజుకు కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు పెరుగుతున్నాయి. బుధవారం పాముకుంట గ్రామం పంచాయతీ పాలకవర్గం మాకు మా కుమ్మడిగా టిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఆలేరు అభివృద్ధి మార్పుతోనే జరుగుతుందని అందుకోసమే కాంగ్రెస్ పార్టీలో చేరామని తెలిపారు పార్టీ అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.,రాజపేట మండలం నర్సాపూర్,పాముకుంటా ,కుర్రరాం గ్రామాల నుండి పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలోకి చేరారు.ఈ కార్యక్రమంలో పార్లమెంటు ఇంచార్జ్ శ్రీనివాస్ మానే, మండల పార్టీ అధ్యక్షుడు మహేందర్ గౌడ్ జెడ్పిటిసి మాజీ రాజిరెడ్డి, శ్రవణ్ కుమార్, చిందం నర్సమ్మ,వార్డు సభ్యులు రంగ సందన, బాలమణి, నాగరాణి, సరోజినీ, జంగా అంబేట,రంగఉపేందర్, నాయని ఉప్పలమ్మా, చిందం కనకయ్య పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE PRL, JUNIOR CIVIL JUDGE:
AT: ALAIR
O.S.NO. 218 OF 2023

Between:
Gurijala Susheela W/o.late Gurijala Venkateshwarlu R/o. MIG 26, HB Colony. Moula Ali, Hyderabad-500040
...Plaintiff

AND

1.Adi Laxmi W/o. late G.Venkata Ratnam Babu R/o.H.No.2-4-70/33, Plot No.6, Road No.4, Sri Sai Nagar Colony, Nagole,Hyderabad-500068
2.The Tahsildar, Alair Mandal, Yadadri Bhongir District.
.....Defendants
3.All Concerned

To
All concerned

Take notice that the plaintiff filed the above suit for declaration to declare the plaintiff as legal heir of the deceased Gurijala Venkata Ratnam Babu S/o. late Gurijala Venkateshwarlu, who died on 17-07-2023. The above suit is posted to 04-12-23 If any person having any objection in respect of the claim made by the plaintiff, they may appear before the said Hon'ble Court at 10.30 a.m. by person or through an Advocate, failing which the matter will be decided on merits.

SCHEDULE OF PROPERTY

Open Plot bearing No.289, admeasuring an area of 150.33 Sq Yards, or 125.675 Sq.Mtrs.. (Vide T.L.P.No.83/2022/H, by Director of Town and Country Planning, Govt. of Telangana, Hyderabad) in Survey No's. 495/P, 506/P, 507/P, 521/P, 525/P & 526/P, situated at "Sun City Opal Phase II", Kolanpaka Village, Alair Mandal, Yadadri Bhongir District, is bounded on **North:** Plot No. 290; **South:** Plot No. 288; **East:** Plot No.276; and **West:** 33' Wide Road

// BY ORDER OF THE COURT //
M/S.T.KOMARAIAH, ADVOCATE,
Flat No.107, Block No.6, Prajay Nivas, Phase-I, Mohan Nagar, Kothapet, Hyderabad,
Cell 9949298552
. Counsel for the Plaintiff

కాంగ్రెస్‌లో భారీగా చేరికలు

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్



చౌటుప్పల్ మండలం దామెర గ్రామంలో బీఆర్ఎస్, బీజేపీల పార్టీల నుంచి 50 మంది నాయకులు కార్యకర్తలు మునుగోడు నియోజకవర్గ ఎన్నికల ఇన్చార్జ్ పీ.కే నీలకటి చౌటుప్పల్ ఎంపీపీ తాడూరి వెంకట్ రెడ్డి సమక్షంలో మంగళవారం రాత్రి కాంగ్రెస్ పార్టీలోకి చేరారు.ఈ సందర్భంగా మునుగోడు ఎన్నికల ఇంచార్జ్ పీకే నిలకటటి మాట్లాడుతూ తెలంగాణలో రాబోయేది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమేనని తెలిపారు.ఇందిరమ్మ రాజ్యం రావాలంటే మళ్ళీ కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో గెలవాలని కార్యకర్తలకు చెప్పారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, దిలీప్ కుమార్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ రెబల్ ఎమ్మెల్యే అభ్యర్థిగా వల్లందాస్ నామినేషన్

నవతెలంగాణ-భువనగిరి రూరల్



తెలంగాణ ఉద్యమకారుడు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వల్లందాస్ ఆదినారాయణ కాంగ్రెస్ పార్టీ రెబల్ ఎమ్మెల్యే అభ్యర్థిగా బుధవారం తన అనుచరులతో కలిసి నామినేషన్ దాఖలు చేశారు. తన నామినేషన్‌ను భువనగిరి ఎన్నికల రిటర్నింగ్ అధికారి అమరేందర్ కీ ఆర్డీవో కార్యాలయంలో అందజేశారు. భువనగిరి అసెంబ్లీ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు , తెలంగాణ ఉద్యమ నాయకులు వల్లందాస్ ఆదినారాయణ నామినేషన్ వేయడంతో భువనగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీలో కలవరం మొదలైంది. ఇదిలా ఉంటే కాంగ్రెస్ నాయకులతో పాటు జిల్లాలో ఉన్న పద్మశాలి సంఘం నాయకులు ఆ సంఘం జిల్లా జనరల్ సెక్రటరీ చింతకింది శ్రీధర్, జిల్లా ఉపాధ్యక్షులు బొమ్మ రవీందర్, నాయకులు నీల భాను ప్రసాద్ లు పాల్గొన్నారు.

కాంగ్రెస్ యువజన విభాగం మండల ఉపాధ్యక్షునిగా రాజుగౌడ్

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్



చౌటుప్పల్ మండలం నేలపట్ల గ్రామానికి చెందిన గుండు రాజు గౌడ్‌ను యువజన కాంగ్రెస్ చౌటుప్పల్ మండల ఉపాధ్యక్షులుగా నియమిస్తూ యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు మాధగోని శేఖర్ గౌడ్ బుధవారం నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా రాజుగౌడ్ మాట్లాడుతూ యువజన కాంగ్రెస్ బలోపేతానికి ,పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయుచున్న రాజగోపాల్ రెడ్డి గెలుపు కోసం అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు. నా నియమాకానికి సహకరించిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి,జెడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బోయ దేవేందర్ లకు కృతజ్ఞతలు తెలిపారు.

బీజేపీ,బీఆర్ఎస్ అభ్యర్థులను ఓడించాలి



నవతెలంగాణ-గుండాల

నవంబర్ 30న తెలంగాణ రాష్ట్రంలో జరుగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో రైతాంగ వ్యవసాయ వ్యతిరేక చట్టాలను ప్రవేశపెట్టిన బీజేపీ,నిరుద్యోగ యువతను మోసగించిన బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను ప్రజలు ఓడించి లౌకిక ప్రజాస్వామ్య పరిరక్షణకై ప్రజల పక్షాన పోరాడే శక్తులను గెలిపించాలని సీపీఐ (ఎం) మండల కార్యదర్శి మద్దెపురం రాజు ప్రజలకు పిలుపునిచ్చారు.బుధవారం మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశ సంపదను కొల్లగొట్టి అంబానీ ఆదానీలకు కట్టబెడుతూ,ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ చేస్తూ,సామాన్య ప్రజలపై ప్రతినిత్యం పెట్రోలు డీజిల్ వంట గ్యాస్ నిత్యావసర వస్తువుల ధరల బారాలు మోపుతున్న బీజేపీని,రాష్ట్రంలో కార్మిక సంఘాల ప్రజా పోరాటాలను నిరంకుశంగా అణిచివేస్తున్న బీఆర్ఎస్ పార్టీలకు జరుగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు గుణపాఠం చెప్పాలన్నారు. ఈ నెల 30న తెలంగాణ శాసనసభకు జరుగబోయే ఎన్నికలలో బిజెపి బీఆర్ఎస్ అభ్యర్థులను ప్రజలు ఓడించి అభ్యుదయ వాదులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో మండల కమిటీ సభ్యులు పోతరబోయిన సత్యనారాయణ బత్తిని బిక్షం యండి ఖలీల్ మల్లెబోయిన బాలయ్య పాల్గొన్నారు.

కూసుకుంట్లతోనే మునుగోడు అభివృద్ధి సాధ్యం

- బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షులు ముత్యాల ప్రభాకర్‌రెడ్డి

నవతెలంగాణ-చౌటుప్పల్



బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డితోనే మునుగోడు అభివృద్ధి సాధ్యమవుతుందని బీఆర్ఎస్ మున్సిపాలిటీ అధ్యక్షులు ముత్యాల ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. బుధవారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మునుగోడు ఉప ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ ప్రభాకర్‌రెడ్డి 90శాతం పూర్తిచేశారని తెలిపారు. ప్రతి వార్డులో సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రయినేజీ నిర్మాణాలు జరిగాయన్నారు. కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి నిత్యం ప్రజల్లో ఉండి చిన్న సమస్య ఉన్నా తక్షణమే పరిష్కారం చేశారన్నారు. కేసీఆర్ అభివృద్ధి సంక్షేమ పథకాలను ఇంటింటికి తిరిగి ప్రజలకు వివరించాలన్నారు. కేసీఆర్ అభివృద్ధి సంక్షేమ పథకాలే ప్రభాకర్‌రెడ్డిని గెలిపిస్తాయన్నారు. ప్రతి కార్యకర్త కూసుకుంట్ల గెలుపు కోసం సైనికునిలా పనిచేయాలని కోరారు. ఈ సమావేశంలో సింగిల్‌విండో ఛైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, మార్కెట్ మాజీ ఛైర్మన్ బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, గ్రంథాలయ ఛైర్మన్ ఉడుగు మల్లేశ్‌గౌడ్, పార్టీ మున్సిపల్ కార్యదర్శి గుండెబోయిన వెంకటేశ్‌యాదవ్, కౌన్సిలర్ ఆలె నాగరాజు, నాయకులు తాడూరి పరమేశ్, దుబ్బాక ఆకాశ్‌రెడ్డి, ఎస్‌కె.మున్నా, కానుగు శివకుమార్, సుర్వి బాలరాజుగౌడ్, సంగిశెట్టి శివ, బాలకృష్ణ, శ్రీను, జానీ పాల్గొన్నారు.

మండల యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీగా నరసింహులు

నవతెలంగాణ- రాజాపేట



మండలంలోని పారుపల్లి గ్రామానికి చెందిన బొమ్మగాని నరసింహులు రాజాపేట మండల యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీగా మంగళవారం నియోజకవర్గ అధ్యక్షులు నందరాజు గౌడ్ నియమించారు. బుధవారం నియామక పత్రాన్ని ఆలేరు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ నందరాజు గౌడ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు మోటే బాల మల్లేశం, జనపల్లి కొండల్ రెడ్డి, మోత్కుపల్లి కళ్యాణ్, కడారు భాస్కర్,దుర్గ ప్రసాద్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రయివేటు స్కూల్ బస్సులు సీజ్

జిల్లా రవాణా అధికారి యాస సురేందర్ రెడ్డి



ఫోటో రైటప్:బస్సులను తనిఖీ చేస్తున్న జిల్లా రవాణా అధికారి యాస సురేందర్ రెడ్డి

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

చౌటుప్పల్ పట్టణంలో ఏడు ప్రయివేటు స్కూల్ బస్సులను సీజ్ చేశామని యాదాద్రిభువనగిరి జిల్లా రవాణా అధికారి యాస సురేందర్ రెడ్డితెలిపారు. బుధవారం చౌటుప్పల్ లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రయివేటు స్కూల్స్ యజమాన్యాలు పిల్లల ప్రాణాలతో చెలగాటమాడొద్దన్నారు. కాలం చెల్లిన 3 బస్సులు,4 బస్సులకు ఫిట్నెస్,ఇన్సూరెన్స్,లైసెన్స్ లు సరిగా లేవని తెలిపారు.తనిఖీలలో భాగంగా మొత్తం ఏడు బస్సులను సీజ్ చేసి కేసులు నమోదు చేసి భువనగిరికి తరలించామన్నారు. జిల్లా రవాణా అధికారి యాస సురేందర్ రెడ్డి తెలిపారు.

గూడూరు నారాయణరెడ్డి నామినేషన్ దాఖలు

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ గూడూరు నారాయణరెడ్డి నామినేషన్ భువనగిరి ఎన్నికల అధికారికి బుధవారం అందజేశారు.ఈసందర్భంగా గూడూరు నారాయణ రెడ్డి మాట్లాడుతూ 75 సంవత్సరాల తర్వాత భువనగిరి ఖిల్లాపై కాషాయ జెండా ఎగురవేయ్యాబోతున్నమని, బీ ఆర్ ఎస్ పాలన, స్థానిక ఎమ్మెల్యే శేఖర్ రెడ్డి కి ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. ఎ10నమరో నామినేషన్ ను బిజెపి పార్టీ శ్రేణులతో కలిసి భారీ ర్యాలీ తో వెళ్లి నామినేషన్ వేస్తామని అన్నారు.వీరితొ పాటు బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు జిల్లా ఎన్నికల ఇంఛార్జి సోము వీర్రాజు మరియు శ్రీకాంత్, బిజెపి జిల్లా అధ్యక్షులు శ్యామ్ సుందర్ రావు , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాశం భాస్కర్ ఉన్నారు.

కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-వలిగొండ రూరల్

కాంగ్రెస్ పార్టీ ప్రచార కార్యక్రమంలో భాగంగా మండలంలోని వెంకటాపురం గ్రామ పంచాయతీ పరిధిలో గల మత్స్యగిరి కాలనీలో బుధవారం మాజీ సర్పంచ్ కొత్త వెంకటేశం ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ పథకాలను ఓటర్లకు వివరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు బరిశెట్టి వెంకటేశం నాయకులు కొత్త జంగయ్య,జక్కల రోశయ్య,ప్రభాకర్,శ్రీను,మహేష్,మధు ,ఏలం శ్రీశైలం, మెడబోయిన మమత కాడిగళ్ళ మమత, చిలువుల చంద్రకళ,కంబాలపెల్లి అండాలు,ఏలం లకుమ్మ పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ రీజియన్
గురువారం | నవంబర్ 9, 2023 | www.navatelangana.com

భారీగా నామినేషన్లు దాఖలు

- దాఖలైన 90 నామ పత్రాలు
- కుంభం, సునీత, బీర్ల, బొల్లం నామినేషన్లు దాఖలు



నవతెలంగాణ-మిర్యాలగూడ

నల్గొండ జిల్లాలో ఆరు నియోజకవర్గాలలో బుధవారం 52 నామినేషన్ నల్గొండ లో ఎనిమిది మునుగోడు లో 12 నకరికల్ లో ఐదు, దేవరకొండలో 3 నాగార్జునసాగర్ 7, మిర్యాల గూడలో 12 నామినేషన్లు దాఖలయ్యాయి. మిర్యాలగూడ అసెంబ్లీ నియోజకవర్గం ఎన్నికల బరిలో నిలిచేందుకు బుధవారం ఒక్క రోజు 10 నామినేషన్లు దాఖలు అయ్యాయి. ఐదు రోజులుగా సాగుతున్న నామినేషన్ల ప్రక్రియలో ఇప్పటి వరకు మొత్తం 21 నామినేషన్లు దాఖలు కాగా బుధవారం రోజు పబ్బతి అశోక్ రెడ్డి (జన శంకారావం), వస్కుల గోపి (మార్కసిస్ట్ కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా యునైటెడ్), కర్నాటి రాజభార్గవ్(యుగతులసి), సంక్రాంతి రాజశేఖర్(ఆలయన్స్ ఆఫ్ డెమొక్రటిక్ రెఫార్మ్స్ పార్టీ), వజ్రగిరి పెద్ద అంజయ్య(బహుజన ముక్తి పార్టీ) ల తరఫున నామినేషన్లు దాఖలు చేశారు. అన్నపూర్ణ, చిరంజీవి, అనిల్, సందీప్, లావురి సైదా లు స్వతంత్ర అభ్యర్థులుగా ఆర్వో చెన్నయ్య కి తమ నామ పత్రాలు అందజేశారు.

సూర్యాపేట జిల్లాలో 24 నామినేషన్...

జిల్లాలోని హుజూర్ నగర్ నియోజక వర్గంలో నుండి ఆరేండ్ల జ్యోతి ధర్మ సమాజ్ పార్టీ నామినేషన్, పిల్లమర్రి లావణ్య పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా నుండి నామినేషన్, గంగిరెడ్డి కోటి రెడ్డి,ఉపేందర్ తండు, జాజుల శ్రీకాంత్ ఇండిపెండెంట్లుగా మూడు నామినేషన్లు అలాగే శ్రీలత చల్ల భారతీయ జనతా పార్టీ నుండి నామినేషన్ వేశారు. కోదాడ నియోజక వర్గంలో బొల్లం మల్లయ్య యాదవ్ బి.ఆర్.యస్ పార్టీ నుండి రెండు నామినేషన్లు, కొల్లు లక్ష్మీ నారాయణ రావు ఇండిపెండెంట్ నామినేషన్, షేక్ మస్తాన్ ఇండిపెండెంట్ నామినేషన్, పిల్లుట్ల శ్రీనివాస్ బి.యస్.పి నామినేషన్, సంపంగి అఖిల్ సోషల్ జస్టిస్ పార్టీ ఆఫ్ ఇండియా నుండి నామినేషన్, పచ్చిపల్ల రామ కృష్ణా యాదవ్ ఇండిపెండెంట్ నామినేషన్, చకరాల లింగయ్య లింగయ్య ఇండిపెండెంట్ నామినేషన్ వేశారు. అలాగే సూర్యాపేట నియోజక వర్గంలో వట్టే జానయ్య బాహుజన్ సమాజ్ పార్టీ, బండారు నాగరాజు కార్మిక యూవ చైతన్య సమితి , అర్రురి వెంకటేశ్వర్లు ఇండిపెండెంట్, వారికుప్పల వెంకన్న ఎంసీపీఐయూ , చెరుకు కిరణ్ కుమార్ ధర్మ సమాజ్ పార్టీ, మారం వెంకట రెడ్డి ఇండిపెండెంట్, మచ్చ వీరాకుమారి ధర్మసమాజ్ పార్టీ నామినేషన్ వేశారు.తుంగతుర్తి నియోజక వర్గంలో జోహార్ కొమ్ము ఇండిపెండెంట్ నామినేషన్, బైగరి ఆనంతయ్య యువ తులసి పార్టీ నామినేషన్, కొంగరి మల్లయ్య ఇండిపెండెంట్ నామినేషన్ వేశారు.

యాదాద్రి భువనగిరి జిల్లాలో....14 నామినేషన్లు

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కుంభం అనిల్ కుమార్ రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. వల్లందాస్ ఆది నారాయణ (స్వతంత్ర) గుండు సంజీవులు (స్వతంత్ర),నీల నరసింహ (అలియన్స్ ఆఫ్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ పార్టీ) కుంభం అనిల్ కుమార్ రెడ్డి (కాంగ్రెస్),గూడూరు నారాయణరెడ్డి (బిజెపి),బీరం సతీష్ (దళిత బహుజన పార్టీ) అభ్యర్థులుగా నామినేషన్ బుధవారం దాఖలు చేశారు ఆలేరు నియోజకవర్గం లో

బుగ్గ శ్రీకాంత్ (విద్యార్థి రాజకీయ పార్టీ),బీర్ల ఐలయ్య (కాంగ్రెస్) , బీర్ల అనిత(కాంగ్రెస్,)రాసాల వినోద్ కుమార్ (ధర్మ సమాజ్ పార్టీ) గొంగిడి సునీత (టిఆర్ఎస్) మురళి కృష్ణ (స్వతంత్ర),జలగం శ్రీకాంత్ (స్వతంత్ర),పాలడుగు ఉపేంద్ర (స్వతంత్ర) అభ్యర్థులుగా నామినేషన్ దాఖలు చేశారు.

నేడు నామినేషన్ల హోరు

మొదటిపేజీ తరువాయి...

డబ్బులు ఇవ్వనున్నట్టు తెలుస్తుంది. బీఆర్ఎస్ పార్టీ ఇప్పటికే ఆయా నియోజకవర్గాల్లో ప్రచారం మొదలుపెట్టగా ఆ ప్రచారానికి జన సమీకరణ కోసం పెద్ద ఎత్తున డబ్బులు ఖర్చు పెడుతున్నట్టు తెలుస్తోంది. ప్రచారానికి వస్తే 200 నుంచి 500 రూపాయలకు ఇస్తున్నారు. ఈ విషయంలో బీఆర్ ఎస్, కాంగ్రెస్, బీజేపీ పార్టీలు పోటీ పడుతున్నారు. సీపీఐ(ఎం) అభ్యర్థుల నామినేషన్ కు ప్రజలు స్వచ్ఛందంగా తరలివస్తున్నట్టు సమాచారం.

దృష్టి పెట్టని వ్యయ పరిశీలకులు

ఎన్నికల పోటీ చేసే అభ్యర్థుల ఖర్చుల వివరాలను ఎప్పటికప్పుడు సేకరించి ఎన్నికల వయ పరిశీలకులు ఆ దిశగా దృష్టి పెట్టడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అధికార టిఆర్ఎస్ పార్టీ ఇప్పటికే విస్తృత ప్రచారం చేస్తుండడంతో వాటి ఖర్చులను పరిగణించడం లేదని ఇతర పార్టీల నాయకులు ఆరోపిస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో ఇటీవల ముఖ్యమంత్రి కేసీఆర్ పర్యటన జరగడంతో వాటికోసం అభ్యర్థులు కోట్ల రూపాయలు ఖర్చుపెట్టినట్లు సమాచారం ఆ ఖర్చులను నామాత్రంగా చూపిస్తున్నట్లు అధికారులపై ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రధానంగా నామినేషన్ వేసిన నాటి నుండి అభ్యర్థుల ఖర్చులను నమోదు చేయనున్నారు. నామినేషన్ రోజున పెద్ద ఎత్తున జన సమీకరణ చేస్తున్నప్పటికీ జనాలకు ఇచ్చే డబ్బులను పరిగణలోకి తీసుకోవడం లేదని తెలుస్తుంది. ర్యాలీలో ఉపయోగించిన జెండాలు, బ్యాడ్జీలు ,టోపీలు, ఇతర ఖర్చులు మాత్రమే అభ్యర్థుల ఖర్చుల కింద చూపించనున్నారని అనధికారికంగా జరిగే ఖర్చులను పరిగణనలోకి తీసుకోవడం లేదని పలువురు మేధావులు ఆరోపిస్తున్నారు. సోషల్ మీడియా పై ఎన్నికల అధికారులు దృష్టి పెట్టడం లేదు. అందులో జరిగే ప్రచారంపై ఖర్చులు లెక్కించడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి.

ఎర్రజెండా ముద్దుబిడ్డ ముదిరెడ్డి సుధాకర్ రెడ్డిని గెలిపించండి

మొదటిపేజీ తరువాయి...

సభ్యులు సయ్యద్ హాశం అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పాలడుగు నాగార్జున, పాలడుగు ప్రభావతి, పట్టణ కార్యదర్శి ఎండి సలీం, జిల్లా కమిటీ సభ్యులు దండంపల్లి సత్తయ్య, నన్నూరు వెంకటరమణారెడ్డి, పుచ్చకాయల నర్సిరెడ్డి, తుమ్మల పద్మ, కొండా అనురాధ, మండల కార్యదర్శిలు నలపరాజు సైదులు, మన్నెం బిక్షం, కందుల సైదులు, పుల్లెంల శ్రీకర్, కానుగు లింగస్వామి, ఎర్ర కన్నయ్య, కుంభం కృష్ణారెడ్డి కొండ వెంకన్న, దండెంపల్లి సరోజ, గుండాల నరేష్, భూపాల్, అంజయ్య,మైల యాదయ్య, పాకా లింగయ్య, అరుణ, మధుసూదన్ రెడ్డి, కాసర్ల గౌతమ్ రెడ్డి, ఇస్తారి, మల్లారెడ్డి పాల్గొన్నారు.

రాష్ట్ర సరిహద్దుల్లో ప్రతిష్ట నిఘా

మొదటిపేజీ తరువాయి...

సరఫరా నియంత్రణ కోసం చేపట్టాల్సిన చర్యల గురించి, గంజాయి, ఇతర మాదకద్రవ్యాల రవాణా నియంత్రణకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని, ఇరు రాష్ట్రాల ఇంటలిజెన్స్ పరస్పర సమాచారం పంచుకోవడం ద్వారా కట్టడి చేసేందుకు వీలు ఉంటుందన్నారు. దీనికోసం సరిహద్దుల్లో పటిష్ట నిఘా ఉంచడం, సరిహద్దు అధికారులు ఒకరికొకరు పరస్పరం సమచారాన్ని చేరవేసుకుంటూ ముందుకు సాగాలని ఎన్నికలు సాఫీగా జరిగేలా చర్యలు చేపట్టాలని తెలిపారు.రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల ననుసరించి నల్గొండ జిల్లాలో వాడ పల్లి సమీకృత చెక్ పోస్ట్,నాగార్జున సాగర్ సమీకృత చెక్ పోస్ట్,సాగర్ టెయిల్ పాండ్ చెక్ పోస్ట్ ఏర్పాటు చేసినట్లు,నగదు, మద్యం పంపిణీ పై పటిష్ట నిఘా ఉంచాలన్నారు. ఇప్పటికే దాచేపల్లి మండలం పొందుగల,సాగర్,సత్రశాల వద్ద చెక్ పోస్ట్ లు పని చేస్తున్నట్లు పల్నాడు జిల్లా కలెక్టర్ తెలిపారు.పరస్పర సహకారం తో సమన్వయంతో పని చేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ డీఎస్పీ వి.వెంకట గిరి,ఎక్సైజ్ సూపరింటెండెంట్ సంతోష్,రవాణా శాఖ అధికారి సురేష్ ఇతర శాఖల తదితరులు పాల్గొన్నారు

డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ గెలుపు- తుంగతుర్తి నియోజకవర్గ అభివృద్ధికి మలుపు

- తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మెన్సురేందర్ నాయక్



నవతెలంగాణ -తుంగతుర్తి

డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ గెలుపు తుంగతుర్తి నియోజకవర్గ అభివృద్ధికి మలుపు అని తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ సురేందర్ నాయక్ అన్నారు.బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సమైక్య రాష్ట్రంలో అధికారం చెలాయించేందుకు పార్టీలు మారాయి తప్ప ప్రజల బతుకులు మార్చేందుకు ఏ రాజకీయ నాయకుడు కనీసం ప్రయత్నం చేయలేదన్నారు.గతంలో ఇక్కడ రాజకీయ కక్షలు రాజ్యమేలితే రక్తపాతాలు పారేవన్నారు. నేడు కాళేశ్వరం నీళు పారుతున్నాయన్నారు.తుంగతుర్తి నియోజకవర్గ ప్రజల చిరకాల వాంఛ వంద పడకల ఆసుపత్రికి శంకుస్థాపన చేయించిన ఘనుడు డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ అన్నారు.60 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో తుంగతుర్తి అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంటే నేడు అభివృద్ధిలో పరుగులు పెడుతూ ముందు స్థానంలో ఉందన్నారు. నియోజకవర్గంలో 93 వేల మందికి రైతుబంధు,12,000 మందికి కళ్యాణ లక్ష్మి, 8000 మందికి కేసీఆర్ కిట్లు, పైలెట్ ప్రాజెక్టు కింద తిరుమలగిరి మండలంలో 1100 మందికి దళిత బంధు అందజేశారని తెలిపారు. పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందజేయడం కేసీఆర్ కే సాధ్యమన్నారు.అధికారం కోసం తాపత్రయపడుతున్న నాయకుల కోసం కాకుండా,అభివృద్ధి కోసం పోటీపడే డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ కు ఓటు వేయాలని కోరారు.

రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరికలు



నవతెలంగాణ -ఆలేరు టౌన్

టిపిసిసి రాష్ట్ర అధ్యక్షులు,మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు, ఏ.రేవంత్ రెడ్డి సమక్షంలో ఆలేరు మాజీ సర్పంచ్ లు,ఆకవరం. మోహన్రావు, సందుల.సురేష్,నాయకులు గాదే. సోమిరెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం పనిచేయాలని కోరారు.

రాజగోపాల్‌రెడ్డి గెలుపు కోసం సైనికుల్లా పనిచేయాలి

- జెడ్పీటీసీ చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి

నవతెలంగాణ-చౌటుప్పల్

మునుగోడు నియోజకవర్గం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి గెలుపు కోసం ప్రతి కార్యకర్త సైనికునిలా పనిచేయాలని జడ్పీటీసీ చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి కోరారు. బుధవారం మున్సిపల్ కేంద్రంలోని రాజీవ్ స్మారక భవనంలో ఆ పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రామాల్లో గడపగడపకు వెళ్లి కాంగ్రెస్‌పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. చేయి గుర్తుకు ఓట్లు వేసి రాజగోపాల్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని యువతకు సూచించారు. ఈ సమావేశంలో ఆ పార్టీ మున్సిపల్, మండల అధ్యక్షులు సుర్వి నర్సింహాగౌడ్, బోయ దేవేందర్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మాదగోని శేఖర్‌గౌడ్, ఊదరి శ్రీనివాస్, రాచకొండ భార్గవ్, భీమనపల్లి శివ పాల్గొన్నారు.



సోషల్ మీడియా కట్టడికి పకడ్బందీగా ఏర్పాట్లు

- జిల్లా ఎన్నికల అధికారి
ఎస్. వెంకట్రావ్

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్



జిల్లాలో ఎన్నికల నేపథ్యంలో సోషల్ మీడియా వచ్చే వార్తలు, ప్రకటనలు ట్రాకింగ్ ద్వారా కట్టడికి పకడ్బందీ చర్యలు చేపడుతున్నట్లు కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్. వెంకట్రావ్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ఎం సి ఎం సి కమిటీ సమావేశంలో అదనపు యస్.పి. నాగేశ్వరరావు తో కలసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నిబంధనల మేరకు దినపత్రికలు, వివిధ చానల్స్ లలో వచ్చే వార్తలు, ఆర్టికల్స్ లను నిరంతరం పరిశీలన చేసి సస్పెక్టెడ్ , పెయిడ్ న్యూస్, ఆర్టికల్స్ పై ఆయా నియోజక వర్గాల ఆర్.ఓ లకు క్రమ మార్గం ద్వారా తదుపరి చర్యలపై పంపించాలని అలాగే వ్యయ పరిశీలకులకు సమాచారం అందించాలని సూచించారు. కలెక్టరేట్ లో సోషల్ మీడియా ట్రాకింగ్ కేంద్రం ద్వారా ముందుగా అనుమతులు తీసుకోవాలని, సోషల్ మీడియా కట్టడి కి నోడల్ అధికారితో పాటు కమిటీ ని ఏర్పాటు చేయడం జరిగిందని వచ్చే వార్తలు, ఆర్టికల్స్ పై ట్రాకింగ్ సిస్టం ద్వారా గుర్తించి తదుపరి చర్యలు చేపట్టాలని సూచించారు. తదుపరి సస్పెక్టెడ్ ఐటమ్స్ పై కమిటీ తో సమీక్షించారు.ఈ కార్యక్రమంలో డి.పి.ఆర్.ఓ రమేష్ కుమార్, డి.ఈ మల్లేషం, కమిటీ సభ్యులు వీరా రెడ్డి, బి. కృష్ణ, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) అభ్యర్థులను గెలిపించండి

- సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి మల్లు లక్ష్మి

నవతెలంగాణ -హుజూర్‌నగర్‌టౌన్

రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో సీపీఐ(ఎం) పార్టీ అభ్యర్థులను గెలిపించాలని నేడు కమ్యూనిస్టుల అవసరముందని ఆ పార్టీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మల్లు లక్ష్మి అన్నారు .బుధవారం హుజూర్‌నగర్‌లోని ఆ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పట్టణ, మండల జనరల్ బాడీ సమావేశంలో ఆమె మాట్లాడారు. రాష్ట్రంలో నిరుద్యోగులు, రైతులు, విద్యార్థులు, మహిళలు అనేక రకాల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పాలకులు తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారన్నారు. నీళ్లు, నిధులు, నియామకాల కొరకు ఏర్పడిన రాష్ట్రంలో కాళేశ్వరం ప్రాజెక్టు లక్ష కోట్ల తో కట్టిన ప్రాజెక్టు సరైన డిజైన్ ఇంజనీరింగ్ పర్యవేక్షణ లేకపోవడంతో కుంగిపోయిందని కేంద్ర కేంద్ర నిపుణులు ప్రాజెక్టుని పూర్తిగా తొలగించాలని సూచించార ని అన్నారు. లక్షల కోట్ల రూపాయలు నీటిపాలు చేసిన కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దె దించాలని కోరారు. నేడు ధన రాజకీయాలు ,మత రాజకీయాలు నడుస్తున్నాయని ధన, మత రాజకీయాలను తిప్పి కొట్టి పేదల పక్షాన నిరంతరం పోరాడుతున్న సిపిఎం అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నాగారపు పాండు, కొలిశెట్టి యాదగిరిరావు, జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డి, దుగ్గి బ్రహ్మం, వి. సైదులు, వేల్పుల వెంకన్న, మండల కార్యదర్శి పోసన బోయిన హుస్సేన్, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను, కౌన్సిలర్ ఇందిరాల త్రివేణి, టౌన్ కార్యవర్గ సభ్యులు తుమ్మకొమ్మయోన, రేపాకుల మురళి, నర్సింగ్ లింగమ్మ, సొసైటీ డైరెక్టర్ ఇందిరాల లక్ష్మి, మండల కమిటీ సభ్యులు తంగేళ్ల వెంకటచంద్ర ,నూకల లక్ష్మీనరసింహ, చిన్నం వీరమల్లు, జక్కుల వెంకటేశ్వర్లు, పాశం వెంకట నారాయణ ,తురక వీరయ్య, చింతకుంట వీరయ్య శీలం సాంబయ్య, జి. శ్రీను, చందాల భిక్షం, నెట్టె వెంకటేశ్వర్లు, అన్నమనేని మాధవరావు, మాటూరి నరసింహ చారి, బొమ్మగాని సైదులు తదితరులు పాల్గొన్నారు.



అభివృద్ధి , సంక్షేమమే బీఆర్ఎస్ లక్ష్యం

నవతెలంగాణ-బొమ్మలరామారం

అన్ని వర్గాల అభివృద్ధి సంక్షేమమే బీఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమని సర్పంచ్ నూనవత్ అశోక్ నాయక్ అన్నారు.బుధవారం మండలంలోని తిరుమలగిరి గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆలేరు నియోజకవర్గంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గొంగిడి సునీత కు ఓటు వేసి మూడోసారి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శేఖర్, గ్రామ శాఖ సుధాకర్,మండల ఉపాధ్యక్షుడు స్వామి,రాజు, కిషన్,కుమార్, మహేష్, బాబురావు, ఇస్మాయిల్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

యాదగిరిగుట్టలో ఫ్లాగ్ మార్చ్

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్

కేంద్ర బలగాలు, రాష్ట్ర పోలీసుల ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ యాదగిరిగుట్ట మండలంలోని సైదాపురం గ్రామంలో బుధవారం నిర్వహించారు. యాదాద్రి జోన్ అడిషనల్ డిసిపి రవికుమార్ మాట్లాడుతూ ప్రపంచంలోనే అత్యంత జనాభా కలిగిన దేశంలో ఎన్నికల ప్రక్రియ అనేది చాలా కీలకమైన విషయం అన్నారు. ఈ ఎన్నికల ప్రక్రియలో విచ్చలవిడిగా ప్రచారం చేయడానికి వీలు ఉండదు, రిటర్నింగ్ ఆఫీసర్ పర్మిషన్ మేరకు మాత్రమే ప్రచారం నిర్వహించవలసి ఉంటుంది అన్నారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట ఏసీపీ శివరాం రెడ్డి , సిఐ రమేష్, ఎస్ఐ, సిఐఎస్ఎఫ్ ఫోర్స్, ఆర్మ్డ్ రిజర్వ్ ఫోర్స్, యాదగిరిగుట్ట పోలీసులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



నేను లోకల్ ఒక్క ఛాన్స్ ఇవ్వండి

- పైళ్ల వల్లనే త్రిబుల్ ఆర్ అలైన్మెంట్ మార్చారు
- కాంగ్రెస్ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి
- జనసంద్రంలా మారిన పట్టణ దారులు

నవతెలంగాణ-భువనగిరి

నేను భువనగిరి నియోజకవర్గంకు చెందిన వ్యక్తినని ఒక్క ఛాన్స్ ప్రజలు ఇవ్వాలి' అని భువనగిరి నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. బుధవారం భువనగిరి పట్టణం రైల్వే స్టేషన్ నుండి ఆర్డీవో కార్యాలయం వరకు వేలాది మందితో కాంగ్రెస్ శ్రేణులు ర్యాలీ నిర్వహించారు. మొత్తం జిల్లా కేంద్రం జనసంద్రంలా మారింది. జై కాంగ్రెస్ నినాదాలతో హోరెత్తించారు. నామినేషన్ వేసిన అనంతరం ర్యాలీలో కుంభంకు అడుగడుగునా జన నీరాజనం పలికారు.



పూల వర్షం, డప్పు వాయిద్యాలు, కళాకారుల ఆట పాటలు, జానపద కళాకారులు నృత్యాలు ప్రజలను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పైళ్ల శేఖర్‌రెడ్డి వల్లనే త్రిబుల్ ఆర్ అలైన్మెంట్ మార్చారన్నారు. అందుకు వ్యతిరేకించిన రైతులను జైలుకు పంపడమే కాకుండా బేడీలు వేసి తీసుకువెళ్లారని ఆవేదన వ్యక్తం చేశారు. తన భూములు పోవద్దని రైతుల భూములు పోయేటట్లు చేశారన్నారు. భువనగిరి నియోజకవర్గంలో 10 ఏండ్లుగా, వలిగొండ మండలంలో 20ఏండ్లుగా ప్రజాసేవ కార్యక్రమంలో ఉన్నామన్నారు. గత ఎన్నికల్లో ఓడిన నేను నియోజకవర్గం జిల్లాలో అందరికీ అందుబాటులో ఉన్నానని తెలిపారు. కరోనా సమయంలో ఆక్సిజన్ పౌష్టికాహారం అందించి ప్రజలకు అందుబాటులో ఉన్నానని తెలిపారు. వలిగొండ జూనియర్ కళాశాల ఏర్పాటుకు సుంకిశాల మల్లారెడ్డి ముందుకు రాగా వైయస్సార్ ని కలిసి ప్రభుత్వ జూనియర్ కళాశాల మంజూరు ఇచ్చే విధంగా కృషి చేశానన్నారు. రెండుసార్లు గెలిచిన పక్క నియోజకవర్గానికి చెందిన పైళ్ల శేఖర్ రెడ్డి ఈనియోజకవర్గానికి చేసిందేమీ లేదన్నారు. బస్వాపురం ప్రాజెక్టును పూర్తి చేయించలేకపోయారన్నారు. ఆ ప్రాజెక్టులు భూములు కోల్పోయిన రైతులకు పూర్తిస్థాయిలో నష్టపరిహార అందించలేదన్నారు. మేధావులు,



కార్మికులు కర్షకులు ఈ విషయాన్ని ఆలోచించి తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్కు మద్దతు ఆశీర్వాదం ఇవ్వాలని కోరారు.

అమ్మ ఆశీర్వాదం గెలిపించేనా...

అనిల్ కుమార్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ వేయడానికి ముందు తన తల్లి కుంభం ప్రేమలత వద్ద ఆశీర్వాదం తీసుకొని,జూబ్లీహిల్స్ పెద్దమ్మ దర్శనంతో మొదలుకొని , పడమటి సోమవారం బసవలింగేశ్వర స్వామి ఆలయంలో , భువనగిరి ఎల్లమ్మ దేవాలయంలో, కిసాన్ నగర్ దర్గాలో, గాస్పల్ చర్చి వద్ద ప్రత్యేక పూజలు, ప్రార్థనలు నిర్వహించి, అభిమానులతో కలిసి భువనగిరి ఆర్డీవో కార్యాలయంలో ఉమ్మడి నల్గొండ జిల్లా మాజీ చైర్మెన్ కసిరెడ్డి నారాయణరెడ్డి, ప్రమోద్ కుమార్, బర్ర జహంగీర్ తో కలిసి తన నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఆడెం



సంజీవరెడ్డి, పీసీసీ కమిటీ సభ్యులు తంగేళ్లపల్లి రవికుమార్, మండల అధ్యక్షులు ఎలిమినేటి కృష్ణారెడ్డి, ఎల్లంల జంగయ్య యాదవ్, వాకిటి పద్మా అనంతరెడ్డి,బి సత్యనారాయణ, పాక మల్లేష్ యాదవ్, యుగేందర్ రెడ్డి, వడిచెర్ల కృష్ణ యాదవ్, ఖైరంకొండ వెంకటేష్, గాజుల క్రాంతికుమార్, మహిళా అధ్యక్షురాలు నీలం పద్మ, రజిని, కుటుంబ సభ్యులు కీర్తి రెడ్డి, స్వర్రి రెడ్డి ,శ్రీ రామ్ రెడ్డి, వేల సంఖ్యలో ప్రజలు కార్యకర్తలు పాల్గొన్నారు.



మద్దతు ధర రూ.3 వేలు ఇవ్వాలి

- నకిరేకల్ నియోజకవర్గ సీపీఐ(ఎం)
అభ్యర్థి బొజ్జ చిన్న వెంకులు

నవతెలంగాణ-కేతేపల్లి

రైతుకు మద్దతు ధర రూ.3,000 ఇవ్వాలని నకిరేకల్ నియోజకవర్గ సీపీఐ(ఎం) అభ్యర్థి బొజ్జ చిన్న వెంకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక ఉప్పలపాడు గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి తడిసిన ధాన్యాన్ని పరిశీలించి రైతులతో మాట్లాడారు. రైతు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను అమ్ముకుందామని ధాన్యం కొనుగోలు కేంద్రానికి వెళ్లి ధాన్యాన్ని పోస్తే అకాల వర్షంతో ధాన్యమంతా తడిసిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. తడిసిన ధాన్యాన్ని తక్షణమే కొనుగోలు చేసి రైతును ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుకు చేసింది ఏమీ లేదని, గిట్టుబాటు ధర అందించడంలో పూర్తిగా విఫలం చెందారని రానున్న ఎన్నికలలో ప్రజావ్యతిరేక, రైతు వ్యతిరేక ప్రభుత్వాలకు తగిన గుణపాఠం చెప్పాలని, సుత్తి కొడవలి నక్షత్రం గుర్తు పై రైతాంగం ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని రైతులందరికీ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కేతపల్లి సిపిఐ (ఎం) పార్టీ మండల కార్యదర్శి చింతపల్లి లూర్దు మారయ్య, సోమయ్య, రామలింగం, సైదులు, లింగారెడ్డి, రైతులు పాల్గొన్నారు.

కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని గెలిపించాలని ప్రచారం

నవతెలంగాణ-చౌటుప్పల్

మునుగోడు బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని గెలిపించాలని గ్రంథాలయ చైర్మన్ ఉడుగు మల్లేశ్‌గౌడ్ ఆధ్వర్యంలో చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి కేసీఆర్ ప్రవేశపెట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. అనంతరం మల్లేశ్‌గౌడ్ మాట్లాడుతూ కేసీఆర్ అభివృద్ధి సంక్షేమ పథకాలే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని గెలిపిస్తాయన్నారు. నిత్యం ప్రజల మధ్య ఉండి వారి సమస్యలు పరిష్కరించే ప్రభాకర్‌రెడ్డి కారు గుర్తుకు ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోశిక నర్సింహ, సుర్వి బాలరాజుగౌడ్, చాంద్‌పాషా, మలిగె బాలకృష్ణ, ఖదీర్, బడుగు నర్సింహ, ఎమ్.డి.హజీబాబా, గుణమోని జానీయాదవ్ పాల్గొన్నారు.



ఓటు ప్రజల చేతిలో వజ్రాయుధం: సీఈఓ

నవతెలంగాణ -దేవరకొండ



సరైన పద్ధతిలో ఉపయోగించుకుంటే ప్రజల ఓటు ఒక వజ్రాయుధం అని అందుకు యువత కృషి చేయాలని జిల్లా పరిషత్ సీఈవో, స్విప్ జిల్లా నోడల్ అధికారి ఎస్.ప్రేమ కరణ్ రెడ్డి పిలుపునిచ్చారు. అవినీతి, అక్రమాలు లేని స్వేచ్ఛాయుత ఎన్నికల కోసం యువత ముఖ్యపాత్ర పోషించాలన్నారు. కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖకు చెందిన సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఆధ్వర్యంలో బుధవారం దేవరకొండలోని ఎంకెఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన ఓటరు చైతన్య సదస్సులో పాల్గొని మాట్లాడారు. అనంతరం విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీలో విజేతలకు బహుమతులను అందించారు. జిల్లా క్షేత్ర ప్రచార అధికారి జి. కోటేశ్వర రావు అధ్యక్షతన జరిగిన ఓటరు చైతన్య సదస్సు లో ఎంపీడీవో శర్మ, పురపాలక కమిషనర్ వెంకటయ్య, స్విప్ జిల్లా సమన్వయ కర్త అరుణ్ కుమార్, కళాశాల వైస్ ప్రిన్సిపల్ రామరాజు, ఎన్ ఎస్ ఎస్ అధికారులు ఆరిఫా, మకత్ లాల్ , ఐకేపీ ఏపీఎం యాదయ్య, ఎన్ ఎస్ ఎస్ విద్యార్థులు, ఎంకెఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, సాహితీ డిగ్రీ కళాశాల విద్యార్థులు, పురపాలక సిబ్బంది, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రాజెక్టు పనులు అడ్డుకున్న నిర్వాసితులు

నవతెలంగాణ-నాంపల్లి



డిండి ఎత్తిపోతల పథకంలో భాగంగా నాంపల్లి మండలంలోని స్వాములవారి లింగోటం పరిధిలో నిర్మిస్తున్న కిష్టరాయన్ పల్లి ప్రాజెక్టు ముంపు గ్రామమైన లక్ష్మణపురం గ్రామ నిర్వాసితులు బుధవారం ప్రాజెక్టు నిర్మాణ పనులను అడ్డుకున్నారు. సంవత్సరం క్రితం మునుగోడు ఉప ఎన్నికల సందర్భంగా మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి, ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి లు లక్ష్మాపురం నిర్వాసితులకు హైదరాబాద్ పరిసర ప్రాంతంలో ఇంటి స్థలాలు ఇచ్చి ఇల్లు నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చి ఓట్లు దండుకుని నేటికీ ఎక్కడ ఇంటి స్థలాలు ఇవ్వకుండా మోసం చేశారని తెలిపారు. అనివార్య పరిస్థితులలో ప్రాజెక్టు నిర్మాణ పనులను అడ్డుకుంటున్నామని తెలిపారు. కార్యక్రమంలో నర్సిరెడ్డి, శ్రీను, వెంకటయ్య, మల్లయ్య, సంజీవరెడ్డి, శ్రీను, వెంకట్ రెడ్డి, మల్లేష్ పాల్గొన్నారు.

నేడు రెండు ప్రధాన పార్టీల అభ్యర్థుల నామినేషన్

నవతెలంగాణ-పెద్దవూర

నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ అసెంబ్లీ ఎన్నికకు నేడు రెండు ప్రధాన పార్టీలు నామినేషన్లు దాఖలు చేయనున్నాయి. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు జయవీర్ రెడ్డి, బీఆర్ఎస్ అభ్యర్థి నోముల భగత్ కుమార్ గురువారం నామినేషన్ దాఖలు చేయనున్నారు. నామినేషన్ సందర్భంగా మాజీమంత్రి కుందూరు జానారెడ్డి, జెడ్ పి వైస్ చైర్మెన్ కర్నాటి లింగారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మల పల్లి చంద్రశేఖర్ రెడ్డి, కుందూరు రఘు వీర్ మరియు నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రానున్నారు. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నోముల భగత్ నామినేష్ కు రాష్ట్ర నాయకులు సాధం సంపత్ కుమార్, ఆయా మండలాల జెడ్పిటిసి లు, ఎంపీపీలు, ఎంపిటిసిలు, సర్పంచులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ప్రజలను సమీకరించడంలో ఇరు పార్టీల నాయకులు బిజీ బిజీ గా ఉన్నట్లు తెలుస్తుంది.

నామినేషన్‌కు స్వచ్ఛందంగా హాజరు కావాలి

నవతెలంగాణ-చండూరు

మునుగోడు నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి రేపు నామినేషన్ వేస్తున్న సందర్భంగా మండలంలోని బీఆర్ఎస్ కార్యకర్తలు, ప్రజలు స్వచ్ఛందంగా అధిక సంఖ్యలో పాల్గొనాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు బొమ్మరబోయిన వెంకన్న అన్నారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన బూత్ ఇన్చార్జులు, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, ప్రజా ప్రతినిధుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు గుర్రం వెంకటరెడ్డి, యువజన విభాగం మండల అధ్యక్షులు వుజ్జిని అనిల్ రావ్, మహిళా విభాగం మండల అధ్యక్షురాలు పెండ్యాల గీత, పార్టీ మండల ఉపాధ్యక్షులు కురిపాటి సుదర్శన్, సరికొండ ముత్యాలు, జక్కల రవీందర్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు ము డి గే ఎర్రన్న, నల్ల లింగయ్య, నందికొండ నర్సిరెడ్డి, ఎంపీటీసీ పెందోట వెంకటమ్మ వెంకటయ్య, కట్కూరి సత్తయ్య, హరినాధరావు పాల్గొన్నారు.

అన్నివర్గాల సంక్షేమానికి కృషి

నవతెలంగాణ-నిడమనూరు

అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం బిఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే నోముల భగత్ సతీమణి నోముల భవాని అన్నారు. బుధవారం మండల పరిధిలోని బాలాపురం మార్లగడ్డ తండా గ్రామాల్లో ఆమె ఇంటింటికీ తిరిగి ఎమ్మెల్యే నోముల భగత్ కి ఓటు వేసి గెలిపించాలని ప్రచారం నిర్వహించి మాట్లాడారు. నాగార్జున సాగర్ నియోజక వర్గ అభివృద్ధే ధ్యేయంగా భగత్ పాటు పడుతున్నారని రాబోయే ఎన్నికల్లో బారి మెజారిటీ సాధించేలా అందరు అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు పోలే డేవిడ్ సర్పంచ్ లు వంకా బ్రమన్న పాతులోతు విజయ విజయ్ నాయక్ కృష్ణమూర్తి పోలే ఇసాక్ గోవింద్ తదితులున్నారు.

గులాబీ జెండాతోనే రాష్ట్రం అభివృద్ధి : బడుగుల

నవతెలంగాణ-నకిరేకల్

రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపుతోనే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్ పేర్కొన్నారు. మండలంలోని మోదిని గూడెం, నరసింహపురం గ్రామాలలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి లింగయ్యను గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించి ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడారు. మరోసారి ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ చెరుకు సుధాకర్, మండల అధ్యక్షుడు ప్రగడపు నవీన్ రావు, జడ్పిటిసి మాద ధనలక్ష్మి నగేష్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి నోముల కేశవరాజు, బీసీ సంఘం మండల అధ్యక్షుడు పేర్ల కృష్ణ కాంత్, నాయకులు రామలింగయ్య పాల్గొన్నారు.

చిరుమర్తి గెలుపునకు ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-నకిరేకల్



నకిరేకల్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి లింగయ్యను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరుతూ మండలంలోని వల్లభాపురం గ్రామంలో జడ్పిటిసి మాద ధనలక్ష్మి నగేష్ గౌడ్ బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి చిరుమర్తిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమాలలో మునిసిపల్ వైస్ చైర్మన్ మురారి శెట్టి ఉమారాణి కృష్ణమూర్తి, కౌన్సిలర్లు, వల్లభాపురం గ్రామశాఖ అధ్యక్షుడు బీమనబోయిన ప్రసాద్, ఉపాధ్యక్షుడు నిమ్మల సైదులు, మాజీ సర్పంచ్ బీమనబోయిన వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు మాధ లక్ష్మీనారాయణ, బత్తిని రామకృష్ణ, అంబటి శ్రీనివాస్, మొర్సు శ్రీనివాస్, కాడింగు సైదులు, జోగు వెంకన్న, భూపతి సైదులు, తీరుపారి లింగుస్వామి పాల్గొన్నారు.

ప్రిన్సిపాల్ పై చర్యలు శూన్యమేనా ?

ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కంభంపాటి శంకర్
నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

హలియా ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ప్రిన్సిపల్ మహిళా లెక్చరర్ ను లైంగిక వేధింపులకు గురి చేస్తున్న విషయం పై విచారణ చేపట్టి వారం రోజులు అవుతున్నా ఇంటర్ బోర్డు అధికారులు ఏమాత్రం పట్టించుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని, ఇప్పటివరకు చర్యలు తీసుకోలేదని వెంటనే చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్ కంభంపాటి శంకర్ లు బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. విచారణ చేపట్టి వారం రోజులు గడుస్తున్న అధికారులు ఎందుకు చర్యలు తీసుకోలేదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఒక మహిళా లెక్చరర్ ఇంటర్ బోర్డు అధికారులకు ఫిర్యాదు చేయడంతో పాటు హలియా పోలీస్ స్టేషన్ లో కేసు పెట్టిన ఫలితం లేకుండా పోయిందని ఆరోపించారు. ఓ మహిళ లెక్చరర్ ఇంత ఆందోళన చెందుతుంటే ఆ కళాశాలలో చదివే అమ్మాయిలకు ఏ రక్షణ వుంటుందోనని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారని తక్షణమే హలియా ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ పై చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

బీఆర్ఎస్‌కు భారీ షాక్

నవతెలంగాణ-మర్రిగూడ

మర్రిగూడ మండలంలో కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్ తగిలింది.బుధవారం మండలంలోని కమ్మగూడ గ్రామానికి చెందిన 30 కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీ నుండి సర్పంచ్ బుర్రయ్య ఆధ్వర్యంలో మునుగోడు క్యాంప్ ఆఫీస్ లో మునుగోడు కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు రాందాస్ శ్రీనివాస్,మాజీ జెడ్పిటిసి మేతరి యాదయ్య,మెల్కయ్య,తదితరులు, పాల్గొన్నారు.

సంగారంలో పశువైద్య శిబిరం

నవతెలంగాణ-పెద్దవూర

శీతాకాలం లో పశువులకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి మండలం లోని సంగారం గ్రామంలో బుధవారం మండలం పశు వైద్యాధికారులు రైతులకుఅవగాహన సదస్సు మరియు ఉచిత పశువైద్య శిబిరం ను నిర్వహించారు. ఈసందర్భంగా మండల పశు వైద్యాధికారులు డాక్టర్ చంద్రబాబు, సాయికార్తీక్ మాట్లాడుతూ ఎదకి రాని పశువుల కు సరిగా పోషక విలువలు ఉన్న మేత వేయడం వలన మరియు నట్టల మందులు కట్టుకు రావడానికి ఉపయోగపడే మందులు వేపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా పశు వులకు ఉచిత గర్భకోశ చికిత్స శిబిరాన్ని కూడా నిర్వహించి 42 పశువులకు ఖనిజ లవణ మిశ్రమాన్ని ,మందులను ఉచితంగా అందజేశారు. ఈ శిబిరంలో లంపిస్కిన్ వ్యాధి టీకాలు , గర్భ కోశ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో గోపాల మిత్రలు గాలి లింగారెడ్డి, మధు,పాడిరైతులు, రైతుభరోసా కేంద్రం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే అభ్యర్థిగా చందునాయక్ నామినేషన్

నవతెలంగాణ-మర్రిగూడ

మర్రిగూడ మండలం అజ్జలాపురం గ్రామానికి చెందిన గిరిజన విద్యార్థి సంఘం మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు మెగావత్ చందు నాయక్ బుధవారం చండూరు ఆర్డీవో కార్యాలయంలో మునుగోడు నియోజకవర్గ స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థిగా రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను అందజేయడం జరిగింది.స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగుతున్న తనను మునుగోడు ప్రజలు ఆశీర్వదించి గెలిపిస్తే ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతానని తెలిపారు.

నేరడ హైస్కూల్ విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-చిట్యాల

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర లలో వివిధ పరీక్షా కేంద్రాల్లో నిర్వహించిన సదిశ గణిత టాలెంట్ పరీక్షల్లో చిట్యాల మండలం నేరడ హైస్కూల్ విద్యార్థులు కందగట్ల కీర్తన, కొన్నె హన్సిక, పొట్టబత్తిని ఫణిశ్రీ లు ప్రతిభ సాధించినారు. వీరికి కార్పొరేట్ స్థాయి ప్రైవేటు కాలేజీల్లో ఇంటర్ విద్యను సదిశా ఫౌండేషన్ వారు ఉచితంగా అందిస్తారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.రామ్మోహన్, గణితోపాధ్యాయులు దాసరి శ్రీరాములు, ఉపాధ్యాయ బృందం, ఎస్ఎంసీ చైర్మన్, మెంబర్లు వారిని అభినందించినారు.

'బీఎస్పీని ప్రజలు ఆదరిస్తున్నారు'

నవతెలంగాణ-చిట్యాల



బీఎస్పీని ప్రజలు ఆదరిస్తున్నారని బీఎస్పీ అభ్యర్థి మేడి ప్రియదర్శిని అన్నారు. బీఎస్పీ పార్టీ ప్రచార కార్యక్రమంలో భాగంగా బుధవారం చిట్యాల మండలంలోని వివిధ గ్రామాలలో మేడి ప్రియదర్శిని ప్రచారం నిర్వహించి మాట్లాడారు. ఎస్సీ,ఎస్టీ బీసీ మైనార్టీల బతుకులు మారాలంటే బహుజన్ సమాజ్ పార్టీ ఏనుగు గుర్తుకే ఓటేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు గద్దపాటి రమేష్,నియోజకవర్గ చేరికల కమిటీ కన్వీనర్ మునుగోటి సత్తయ్య,మండల అధ్యక్షులు జోగు శేఖర్,యోగి, కృష్ణ, మల్లేష్, మహేష్ బి ఎస్ పి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ప్రజాసేవకోసం వస్తున్నా.. ఆశీర్వదించండి

నవతెలంగాణ-నకిరేకల్

ప్రజాసేవ కోసం ముందుకు వస్తున్నానని తనను ఆశీర్వదించాలని మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ కోరారు. బుధవారం నకిరేకల్ పట్టణంలోని గణేష్ నగర్‌లో పర్యటించి ప్రజలతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొండ శంకర్ గౌడ్, నాయకులు యం.డి యూసుఫ్, చనగాని రాజశేఖర్ గౌడ్, వంటెపాక సతీష్, వంటెపాక నక్షత్, చనగాని నాగరాజు గౌడ్, జానీ, గిరి పందిరి సతీష్ పాల్గొన్నారు.

అబ్‌స్టెట్రిక్స్ గైనకాలజీ సొసైటీ ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరం

నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్

జిల్లా కేంద్రంలోని నీలగిరి జూనియర్, డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో బుధవారం నల్లగొండ అబ్‌స్టెట్రిక్స్ గైనకాలజీ సొసైటీ ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలలోని 300 మంది విద్యార్థులకు రక్త పరీక్షలు చేసి రక్తహీనత ఉన్న విద్యార్థినిలకు సుమారు మూడు లక్షల విలువగల మందులను ఉచితంగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ మంజుల, డాక్టర్ వసంత కుమారి, డాక్టర్ రాజేశ్వరి మాట్లాడుతూ రక్తహీనతను గుర్తించి దానిని నివారించేందుకు పౌష్టికాహారాన్ని తీసుకోవాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ మారం నాగేందర్ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్లు సూచించిన నియమాలను పాటించి విద్యార్థులు ఆరోగ్యవంతమైన జీవితాన్ని పొందాలన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చెక్ పోస్టుల్లో ప్రతి వాహనాన్ని తనిఖీ చేయాలి

- బృందాల ద్వారా నిరంతర తనిఖీలు.
- సీజన్ చేసిన ప్రతి దానికి రసీదు ఇవ్వాలి.
- అబర్కీ శాఖ ద్వారా 3 కోట్ల 14 లక్షల
- 30 వేలు సీజ్..కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్ వెంకట్రావు.



నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

జిల్లాలో అన్ని చెక్ పోస్ట్ పటిష్ఠ నిఘా పెంచామని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్. వెంకట్రావ్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని మీటింగ్ హాల్ నందు ఏర్పాటు చేసిన జిల్లా ఇంటెలిజెన్స్ కమిటీ సమావేశం లో అదనపు ఎస్పీ నాగేశ్వర రావు తో కలసి కలెక్టర్ తో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న బ్యాంక్, డిజిటల్ లావాదేవీలపై నిఘా పెంచి యూ.బి లావాదేవీల రోజువారి వివరాలు అందించాలని సూచించారు. గృహోపకరణాలు, వస్త్ర దుకాణాల గోదాములల్లో తనిఖీలు ఎక్కువ చేస్తూ స్టాక్ ను పరిశీలించాలని సూచించారు. ఎఫ్ ఎస్ టి, ఎస్ ఎస్ టి టీములు నిగా ఉధృతం చేయాలన్నారు. చెక్పోస్టుల వద్ద తనిఖీలు స్వాధీనం చేసుకున్న వాటికి తప్పకుండా రసీదు అందజేయాలని కలెక్టర్ తెలిపారు. వాహనాల తనిఖీలలో భాగంగా ఇప్పటివరకు గ్రీవెన్సు కమిటీ ద్వారా విడుదల చేసిన 116 కేసులలో నగదు రూ. 18768320 , బంగారం , వెండి, 3 కేసులకు సంబంధించి వస్తువుల విలువ రూ.2756200, ఇతర వస్తువుల 15 కేసులలో నగదు విలువ రూ. 8296518, మొత్తం 134 కేసులలలో విడుదల రూ. 29821038 అలాగే ఐ. టి.కి రిఫర్ చేసిన నగదు విలువ 12195226 అలాగే పెండింగ్ 1 కేసు నగదు విలువ రూ. 44840 కలవని తెలిపారు.అలాగే ఎక్సైజ్ శాఖ ద్వారా ఇప్పటివరకు 426 కేసులు నమోదు చేశామని అలాగే 215 మందిని అరెస్ట్ చేశామని అక్రమ మద్యం 45,970 లీటర్ల మద్యం పట్టుకున్నామని దాని విలువ రూ. 3, 14, 29, 448 ఉంటుందని తెలిపారు. 30 వాహనాలు స్వాధీనం చేసుకున్నామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో బెల్లం, బెల్టు షాపుల తనిఖీల్లో ఎక్కువ కేసులు నమోదు చేయాలని సూచించారు.అన్ని చెక్ పోస్టుల్లో ఆబ్కారీ సిబ్బందిని ఎక్కువగా ఉంచాలని అందరికి ఐ డి కార్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సి.విజిల్ ద్వారా వచ్చిన ఫిర్యాదులపై సత్వరమే పరిష్కారం అవ్వాలని సూచించారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ పకడ్బందీగా అమలు చేయాలని రెవెన్యూ పోలీస్ ఎక్సైజ్ శాఖలు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సూపరింటెండెంట్ అనిత ,డి ఎఫ్ ఓ సతీష్ కుమార్, సిటిఓ యాదగిరి, డిసిఓ శ్రీధర్, ,ఎఓ సుదర్శన్ రెడ్డి ఎలక్షన్ సూపర్డెంట్ శ్రీనివాసరాజు ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు

అర్హులైన అందులకు ఓటు హక్కు కల్పించాలి

కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్. వెంకట్రావ్

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

జిల్లాలో అంధులు, వికలాంగులు అలాగే వృద్ధులు ఓటు హక్కును వినియోగించుకునేందుకు అన్ని సదుపాయాలు కల్పించాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్. వెంకట్రావ్ సంబంధిత అధికారులను ఆదేశించారు.బుధవారం అందులకు ఓటు హక్కు వినియోగం పై బ్రెయిలి లిపిలో గల బ్యాలెట్ నమూనా పోస్టర్ ను అధికారులతో కలిసి కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లాలో 2113 మంది అర్హులైన అంధులు ఉన్నారని ప్రతి ఒక్కరికి ఓటు హక్కు వినియోగించుకునేల అవకాశం కల్పించాలని అన్ని కేంద్రాలలో వారికి సదుపాయాలు కల్పించాలని సూచించారు. అలాగే వికలాంగులకు అన్ని కేంద్రాల వద్ద వీల్ ఛైర్స్ ఏర్పాటు లో భాగంగా ఇప్పటికే జిల్లాకు 728 వీల్ ఛైర్స్ వచ్చాయని అన్ని నియోజక వర్గాలకు పంపిణీ చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో డి డబ్ల్యూ ఓ జ్యోతి పద్మ, ఎక్సైజ్ సూపరింటెండెంట్ అనిత, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

మృతదేహాన్ని రోడ్డుపై వేసి గ్రామస్తుల రాస్తారోకో

పోలీసుల వేధింపులే ఆత్మహత్యకు కారణం... కుటుంబ సభ్యుల ఆరోపణ

నవ తెలంగాణ- రామన్నపేట



మృత దేహాన్ని భువనగిరి చిట్యాల రోడ్డుపై వేసి కుటుంబ సభ్యులు, గ్రామస్తులు రాస్తారోకో చేసిన సంఘటన మండలంలోని ఇంద్రపాలన నగరం గ్రామంలో బుధవారం రాత్రి చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే గ్రామానికి చెందిన కంబాలపల్లి మల్లేష్(23) ఇటీవల నమోదైన ఒక కేసు కారణంగా బెయిల్ పై ఉన్నారు. ఈ సందర్భంగా రోజు పోలీస్ స్టేషన్ కు వెళ్లి సంతకాలు పెట్టాల్సి ఉంది. ఈ నేపథ్యంలో పోలీస్ స్టేషన్ కు వెళ్లగా స్థానిక ఎస్సై పరుష పదాలతో దూషించాడని దీంతో మనస్థాపానికి గురైన మా కుమారుడు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడని బంధువులు ఆరోపిస్తూ రోడ్డుపై శవాన్ని పెట్టి రాస్తారోకో నిర్వహించారు. సుమారు రెండు గంటలుగా నిర్వహిస్తున్న రాస్తారోకోతో రెండువైపులా ట్రాఫిక్ జామైంది, వాహనాలు నిలిచిపోయాయి. ఎస్సై డౌన్డౌన్ అంటూ కుటుంబ సభ్యులు, గ్రామస్తులు నినాదించారు. ఎస్సై గ్రామంలోని గ్రామంలోని సంఘటన స్థలానికి రావాలని బిస్మించారు. స్థానిక సీఐ మోతిరాం రాస్తారోకో విరమించాలని చెప్పినా వినకుండా రాస్తారోకో కొనసాగించారు. సమాచారం అందుకున్న చౌటుప్పల్ ఏసిపి సంఘటన స్థలానికి చేరుకొని మృతుడి కుటుంబ సభ్యులతో, గ్రామస్తులతో చర్చించారు. రాతపూర్వంగా ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటామని హామీనివ్వడంతో రాస్తారోకో విరమించారు.

నేడు న్యాయ సేవల దినోత్సవం

నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్

న్యాయ సేవలకు సంబందించి ప్రజలకు అవగాహన కల్పించడానికి నేడు న్యాయ సేవల దినోత్సవాన్ని జరపనున్నట్లు డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ బి.దీప్తి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ ఆదేశాల మేరకు న్యాయసేవల దినోత్సవం నాడు న్యాయపరమైన హక్కుల గురించి సాధారణ ప్రజలకు అవగాహన కల్పించడానికి నల్సా సూచనలలో భాగంగా పలు కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆమె తెలిపారు.

కాంగ్రెస్‌లో చేరిక

నవతెలంగాణ -కోదాడరూరల్

పట్టణంలోని నయానగర్ లో పగిడిమర్రి మదన్ మోహన్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని తొగర్రాయి గ్రామానికి చెందిన 50 కుటుంబాలు హుజూర్నగర్ ఎమ్మెల్యే అభ్యర్థి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే అభ్యర్థి పద్మావతి రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో బుధవారం చేరారు.ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారిని పార్టీకండువా మెడలో వేసి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో గుండెపునేని ప్రభాకర్ రావు, పగిడిమర్రి మదన్మోహన్ ,వీరస్వామి ,గూడెం గోపి, బనగాని పుల్లయ్య ,వీరంకి వీరబాబు, గడ్డం వెంకటరెడ్డి, కంచర్ల సుధాకర్ రెడ్డి, కంచర్ల శ్రీనివాసరెడ్డి తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పద్మావతి రెడ్డి, పిసిసి డెలిగేట్ లక్ష్మీనారాయణ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు వంగవీటి రామారావు, మండల అధ్యక్షులు వరప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు

సువిధ యాప్ ద్వారా అనుమతులు తప్పనిసరి

-పోస్టల్ బ్యాలెట్లు 1058దరఖాస్తులు

-జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ ఎస్ వెంకట్రావు.

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

జిల్లాలో పోస్టల్ బ్యాలెట్ ల కొరకు 1058 మంది దరఖాస్తు చేసుకున్నారని జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు తెలిపారు.బుధవారం కలెక్టరేట్లోనే వీడియో కాన్ఫరెన్స్ హల్ నందు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో సుమారుగా 32 వేల మంది వికలాంగులకు వృద్ధులకు పోస్టల్ ఓటు కొరకు దరఖాస్తులు అందజేయగా దానిలో ఇప్పటివరకు హుజూర్ణగర్ నుండి 274 కోదాడ నుండి 174 సూర్యపేట నుండి 278 తుంగతుర్తి నుండి 332 మొత్తం 1 0 5 8. ఇప్పటివరకు అందాయని తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ వినియోగం కోసం ఎన్నికల కమిషన్ కేటాయించిన టీములు, పిడబ్ల్యుడి ,80 ప్లస్ వయోవృద్ధుల వద్దకు వచ్చి పోస్టల్ బ్యాలెట్ అందజేసి వెంటనే ఓటు వేయించనున్నట్టు తెలిపారు. . ఇప్పటివరకు సి-విజిల్ ద్వారా 228 ఫిర్యాదులు రాగా వాటిని గడువులోగా 228 పరిష్కరించడం జరిగిందన్నారు. జిల్లాలో సువిధ యాప్ ద్వారా అనుమతుల కోసం 617 దరఖాస్తు చేసుకోనగా 395 దం`ఖాస్తులకు అనుమతులు ఇవ్వనైనదని, 142 పెండింగ్ లో ఉన్నాయని, 4 దరఖాస్తులు పరిశీలనలో ఉన్నాయని, 12 మంది దరఖాస్తు చేసుకుని విరమించుకున్నారని తెలిపారు. జిల్లాలో మొత్తం 1201 పోలింగ్ కేంద్రాలు అందు బాటులో ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎడిషనల్ ఎస్పీ నాగేశ్వరరావు, యంసిసి నోడల్ అధికారి సతీష్ కుమార్, ఎక్సైజ్ అధి కారిని అనిత, కాంగ్రెస్ పార్టీ నుండి సకిలం రాజేశ్వరరావు, బిజెపి నుండి ఆబిద్, బిఆర్ఎస్ నుండి యస్ సత్యానారాయణ, సిపిఎంనుండి కోట గోపి,తదితరులు పాల్గొన్నారు.

మునుగోడు బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి పూజలు

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

మండలంలోని దండు మల్కాపురం గ్రామం వద్ద ఆందోల్ మైసమ్మ దేవాలయంలో బుధవారం మునుగోడు బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం చండూరుకు నామినేషన్ కేంద్రానికి భారీ ర్యాలీతో వెళ్లారని చౌటుప్పల్ మండల ఆ పార్టీ అధ్యక్షులు తగరం సుభాష్ చంద్రబోస్ తెలిపారు.ఆందోల్ మైసమ్మ ఆశీస్సులు నాపై ఉండాలని,బహుజన బిడ్డగా మునుగోడు ప్రజలు గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మునుగోడు నియోజకవర్గ ఇంచార్జ్ ఏర్పుల అర్జున్,నియోజకవర్గ చేరికల కమిటీ చైర్మన్ పల్లె లింగస్వామి,మీడియా ఇన్చార్జి ఏర్పుల క్రాంతి కుమార్,గాదె సంతోష,మల్కాపురం గ్రామ శాఖ అధ్యక్షులు మాధ రమేష్,కే.నరసింహ,గడ్డం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాలు ప్రారంభం

నవతెలంగాణ-భువనగిరి రూరల్

మండలంలోని హనుమాపురం, మన్నెవారి పంపు, వడపర్తి గ్రామాలలో బీఆర్ఎస్ కార్యాలయాలను బుధవారం భువనగిరి ఎంపీపీ నారాల నిర్మల వెంకటస్వామి యాదవ్, జడ్పిటిసి సుబ్బురు బీరు మల్లయ్య తో కలిసి ప్రారంభించారు. ఈకార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఏనుగు సంజీవరెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్ ఎడ్ల సత్తిరెడ్డి , మాజీ ఎంపీపీ అధికం లక్ష్మీనారాయణ గౌడ్, బిఆర్ఎస్ జిల్లా నాయకులు ర్యాకల శ్రీనివాస్, హనమ పురం సర్పంచ్ ఎడ్ల రాజిరెడ్డి, మన్యవారి పంపు సర్పంచ్ బోయిని పాండు , వడపర్తి ఎంపీటీసీ ఉడుత శారద ఆంజనేయులు యాదవ్,తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన తుమ్మల వినోద్

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి పట్టణం ఆరో వార్డుకు చెందిన తుమ్మల వినోద్ సుమారు 20 మంది కార్యకర్తలతో పీసీసీ సభ్యులు తంగళ్ళపల్లి రవికుమార్ ఆధ్వర్యంలో భువనగిరి నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కుంభ అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ యువత పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరడానికి ముందుకు వస్తున్నారని తెలిపారు. యువత రాజకీయాల్లోకి రావడం కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వడం అభినందనీయం అన్నారు.వారు ఎదుర్కొంటున్న నిరుద్యోగ సమస్యను ఉపాధి కోసం శాయశక్తుల కృషి చేస్తానన్నారు.

అండర్- 14 ఖో ఖో క్రీడల్లో ఎంపికైన అన్నారం జెడ్పీహెచ్ఎస్ విద్యార్థినులు

నవతెలంగాణ -తుంగతుర్తి

ఒఒబాలికల అండర్-14 ఖో ఖో క్రీడల్లో అన్నారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థినిలు వీరబోయిన మౌనిక,ఉప్పుల సింధులు ఉమ్మడి నల్గొండ జిల్లాకు ఎంపికైనట్టు పాఠశాల ప్రధానోపాధ్యాయులు గురువయ్య తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 7న సూర్యాపేట జిల్లా కేంద్రంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్- 14 బాలికల ఖో ఖో పోటీల్లో జిల్లా స్థాయిలో మొదటి స్థానంలో నిలిచి ఉమ్మడి నల్గొండ జిల్లాకు ఎంపికైనట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా స్థాయికి ఎంపికైన మౌనిక,సింధులతో పాటు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు రియాజ్ లను గ్రామ సర్పంచ్ మిట్టగడుపుల అనోక్, ఎంపీటీసీ వంటల కృష్ణ, పాఠశాల చైర్మన్ లింగమల్లు, ప్రధానోపాధ్యాయులు గురువయ్య, ఉపాధ్యాయ బృందం బింగి లక్ష్మయ్య, నరేందర్, దేవేందర్, సోమయ్య ,పద్మ, లక్ష్మయ్య, తదితరులు ఘనంగా సన్మానించారు.

ముమ్మరంగా బీఆర్ఎస్ ప్రచారం

నవతెలంగాణ-మునగాల

కోదాడ నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్య ర్ది బొల్లం మల్లయ్య యాదవ్ ను గెలి పించాలని ఆ పార్టీ నాయకులు పిలు పు నిచ్చారు. బుధవారం మండలం లో ని నారాయణ గూడెం. కలకోవ.జగన్నా థపురం.తాడువాయి.ముకుందా పురం రేపాల.గ్రామాల్లో గడప గడప కు ప్రచా రం నిర్వహించారు. అంతకు ముందు గ్రామ దేవాలయాల్లో పూజలు నిర్వ హించి ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు.తొమ్మిదిన్నర సంవత్సరాల కాలం లో తెలంగాణ రాష్ట్రం ఎంతో ప్రగతి సాధించిందని గుర్తుచేశారు. ప్రజలకు అందుబాటులో వుండే మల్లయ్య యాదవ్ కు కారు గు ర్తు పై ఓటు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పార్టీ గ్రామ శాఖ అద్యక్షులు, సర్పంచ్ లు,ఎం పిటిసిలు,కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్యారంటీ పథకాలు గడపగడపకు తీసుకుని వెళ్లాలి

నవతెలంగాణ -కోదాడ రూరల్

కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ గ్యారెంటీ పథకాలు గడపగడపకు తీసుకుని వెళ్లాలి అని హుజూర్నగర్ ఎమ్మెల్యే అభ్యర్థి ఉత్తంకుమార్ రెడ్డి కోదాడ ఎమ్మెల్యే అభ్యర్థి పద్మావతి రెడ్డి లు అన్నారు. బుధవారం పట్టణ పరిధిలోని తమ్మర గ్రామ శివారులో ఉన్న సీతారామ ఫంక్షన్ హాల్ ల ఏర్పాటు చేసిన సమావేశంలో వివిధ పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలోకి భారీ ఎత్తున నాయకులు కార్యకర్తలు చేరారు. చేరిన వారిలో మూడవ వార్డు కౌన్సిలర్ సామినేని నరేష్ నాల్గవ వార్డు కౌన్సిలర్ సామినేని రమేష్ ప్రమీల, కాపుగల్లు ఎంపీటీసీ తలసాని శ్రీలత జగన్, పిఎసిఎస్ డైరెక్టర్ కమతం వెంకటయ్య, పద్మావతి తదితరులు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు, టిపిసిసి డెలిగేట్ లక్ష్మీనారాయణ రెడ్డి, మహబూబ్ జానీ, ఎర్నేని వెంకటరత్నం బాబు, కేవల్ ఎన్ ప్రసాద్, సుమన్ రెడ్డి పాల్గొన్నారు.

పైళ్ల గెలుపు కోసం ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ- వలిగొండ రూరల్



మండలంలోని ఎదుళ్లగూడెం గ్రామంలో బుధవారం రాత్రి భువనగిరి బిఆర్ఎస్ అభ్యర్థి పైళ్ల శేఖర్ రెడ్డి గెలుపు కోసం పైళ్ల మన్విత రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భువనగిరి నియోజకవర్గం అభివృద్ధి కోసం ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, గ్రామాల్లో సిసి రోడ్లు, డ్రైనేజీలు ఏర్పాటు చేయించడం జరిగిందని అన్నారు. గ్రామాల అభివృద్ధి కోసం భువనగిరి బిఆర్ఎస్ అభ్యర్థి పైళ్ల శేఖర్ రెడ్డి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలోఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు తుమ్మల వెంకటరెడ్డి, సర్పంచ్ బోడపట్ల భారతమ్మ జాన్ రెడ్డి, మాజీ సర్పంచ్ కొంతం శ్రీనివాస్, పడమటి మమత, సోలిపురం సాగర్ రెడ్డి, కాటేపల్లి వెంకులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు ప్రధాన పార్టీల అభ్యర్థుల నామినేషన్లు

నవతెలంగాణ-నిడమనూరు

నేడు ప్రధాన పార్టీ అభ్యర్థులు కాంగ్రెస్ నుండి కుందూరు జయవీర్ రెడ్డీ బిఆర్ఎస్ నుండి నోముల భగత్ బిజెపి నుండి కంకణాల నివేదిత తమ నామినేషన్ పత్రాలను సమర్పించనున్నారు. గురువారం ఏడవ రోజు ఉదయం 11 గంటలకు బిఅర్ఎస్ పార్టీ అభ్యర్థి నోముల భగత్ మధ్యానం మూడు గంటలకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు జయవీర్ రెడ్డీ బిజెపి అభ్యర్థి కంకణాల నివెదిత తమ నామినేషన్ పత్రాలను సమర్పించనున్నారు.

నోటుకు ఓటును అమ్ముకోవద్దు

నవతెలంగాణ-చిట్యాలటౌన్

నోటుకు ఓటును అమ్ముకోకుండా ప్రతి ఒక్క ఓటరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని చిట్యాల మున్సిపాలిటీలోని ఒకటవ వార్డుకు చెందిన ఆదర్శ రైతు కన్నెబోయిన మహాలింగం అన్నారు. ఓటర్లకు డబ్బు మద్యం పంచకుండా ప్రజా ప్రతినిధిగా పోటీ చేసే వ్యక్తి ఆదర్శంగా ఉండాలని అన్నారు. ఓటరు ఉచితలకు లొంగకుండా కష్టపడే గుణాన్ని అలవర్చుకోవాలని మహాలింగం హితవు పలికారు.

'సౌభాగ్యలక్ష్మి'తో మహిళలకు భరోసా

నవతెలంగాణ-దేవరకొండ



బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చాక అమలు చేయనున్న సౌభాగ్యలక్ష్మి పథకం పేద మహిళలకు భరోసానిస్తుందని ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ సతీమణి శ్యామల అన్నారు. బుధవారం పట్టణంలోని 4,17వ వార్డులలో ప్రజాప్రతినిధులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నీల రవి,కౌన్సిలర్ మహమ్మద్ రైస్,చిత్రం శ్రీవాణిప్రదీప్,బిఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేముల రాజు,నియోజకవర్గ అధ్యక్షుడు బోడ్డుపల్లి కృష్ణ,జింకల లింగయ్య,కౌన్సిలర్లు మూడవత్ జయప్రకాష్ నారాయణ, జయలక్ష్మి,పొట్ట మధు,పాత్లవత్ లక్ష్మణ్, సత్తార్,బాబా,బురన్, జమిర్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-మర్రిగూడ

మర్రిగూడ మండలం కుదాభక్షపల్లి గ్రామంలో బుధవారం సర్పంచ్ సుధాకర్ నాయక్ ఆధ్వర్యంలో మునుగోడు బిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని గెలిపించాలని బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను, ఎన్నికల మేనిఫెస్టోను ప్రజలకు వివరించి ఓట్లు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మైలారపు పార్వతమ్మ గిరీష్, గ్రామ శాఖ మాధగోని శేఖరయ్య మండల ఉపాధ్యక్షులు పందుల పాండు గౌడ్, సికిందర్, పాండయ్య, లక్ష్మయ్య పాల్గొన్నారు.

'బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం'

నవతెలంగాణ-చింతపల్లి

బీఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వం తోటే అభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు చాంద్ పాషా, అండే కార్ వెంకటేష్, కుంభం శ్రీశైలం గౌడ్ అన్నారు. బుధవారం చింతపల్లి మండలంలోని కురుమేడు గేటు పైన బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించి మాట్లాడారు. దేవరకొండ నియోజకవర్గం అన్ని మండలాల్లో తండాలలో అభివృద్ధి చేసిన ఘనత రవీంద్ర కుమార్ కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు చిక్కండ పెద్దిరాజు, మాజీ సర్పంచ్ నాది రమేష్, కేతావత్ బంగారు జగన్, మాజీ ఎంపీటీసీ పొగాకు సోమప్ప, బీసీ సెల్ మండల అధ్యక్షులు అండేకర్ అశోక్, కురుమేటి డాన్ శీను, పావుడాల జంగయ్య, కుంభం రామకృష్ణ, కురుమేటి వెంకటరమణ ఇమ్రాన్ ఖాన్, సమీర్, గౌని శ్రీకాంత్, గోరటి మహేష్ ఉన్నారు.

ఘనంగా రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-రామన్నపేట

రామన్నపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో టీపీసీసీఅధ్యక్షులు ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సుభాష్ సెంటర్ లో కేకు కట్ చేసి కార్యకర్తలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు జినుకల ప్రభాకర్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జమీరుద్దీన్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు గురుకు శివ, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు మొహమ్మద్ మెహబూబా అలీ, మండల కాంగ్రెస్ నాయకులు జెల్ల వెంకటేశం, కోట సుధాకర్, బొడ్డు శంకరయ్య, గొలుసుల ప్రసాద్, దుర్యోధన్, మహమ్మద్ జానీ, యాదయ్య, గంగాపురం శంకర్ గౌడ్, గోవర్ధన్, నోముల కృష్ణ, మొహమ్మద్ ఇంతియాజ్, ఖలీల్, నరసింహ, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ లో చేరిన రాహుల్ గౌడ్

నవతెలంగాణ-భువనగిరి రూరల్

కాంగ్రెస్ పార్టీ జిల్లా ఓబీసీ అధ్యక్షులు గోదా రాహుల్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి, సుమారు 200 మంది తన క్యాడరుతో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి, చింతల వెంకటేశ్వర్ రెడ్డి సమక్షంలో బుధవారం బీఅర్ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జనగాం పాండు, నీల ఓంప్రకాష్ గౌడ్, మాజీ సింగిల్విండో చైర్మెన్ బల్గూరి మధుసూదన్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ ఆబ్బగాని వెంకట్ గౌడ్, జక్క రాఘవేందర్ రెడ్డి, ర్యకేల శ్రీనివాస్, గోదా శ్రీను, గోదా నరేందర్, చిన్నం శ్రీను, నాయకులు పాల్గొన్నారు.

సత్తయ్య మృతికి సంతాపం

నవతెలంగాణ-ఆలేరు టౌను

ఫ్రెండ్స్ క్లబ్ అధ్యక్షులు పూల. నాగయ్య సోదరులు, విశ్రాంత ఉద్యోగులు పూల.సత్తయ్య మంగళవారం మరణించగా, వారి కుటుంబాన్ని రాత్రి , ప్రభుత్వ విప్ ,ఎమ్మెల్యే గొంగిడి.సునీత మహేందర్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించి, మృతదేహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కుటుంబాన్ని పరామర్శించిన వారిలో మదర్ డెయిరీ చైర్మెన్ లింగాల. శ్రీధర్ రెడ్డి, ఆలేరు మున్సిపల్ చైర్మెన్ శంకరయ్య, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పుట్ట. మల్లేష్ గౌడ్,, గడ్డమీద. రవీందర్ గౌడ్, భేతి. రాములు మొరిగాడి. వెంకటేష్, గ్యాదపాక. నాగరాజు, కొలుపుల.హరినాథ్, వార్డ్ అధ్యక్షులు కొంతం. శంకరయ్య, దయ్యాల సంపత్, జూకంటి. వెంకటేష్, గణేష్ ఫయాజ్, పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి పోరాటాలు తప్పవు



● సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చినపాక లక్ష్మినారాయణ

నవతెలంగాణ-నిడమనూరు

అధికారంలో ఎవరు ఉన్నా ప్రజల సమస్య ల పరిష్కారానికి పోరాటాలు తప్పవని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చినపాక లక్ష్మి నారాయణ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో సీపీఎం మండల కమిటీ సమావేశం పార్టీ సీనియర్ నాయకులు కత్తి లింగారెడ్డి అధ్యకతన నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరై మాట్లాడారు. నేడు ధన రాజకీయాలు తప్ప సేవా రాజకీయాలు లేవని సంతలో పశువుల మాదిరిగా నాయకులను కొనుగోలు చేస్తున్నారని కులాల వారిగా గంప గుత్త గా బేరాలు చేస్తున్నారని అధికారమే పరమావదిగా రాజకీయాలు నేడు బూర్జువా పార్టీ లు చేస్తున్నాయని అన్నారు. నిస్వార్థం గా ప్రజా సేవ చేసే వారికి ఓటర్లు ప్రాధాన్యత ఇవ్వాలి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను మండల కార్యదర్శి కందుకూరి కోటేష్ మండల కమిటీ సభ్యులు నల్లబోతు సోమయ్య ఆకారపు నరేష్ కోమండ్ల గురువయ్య మలికంటి చంద్రశేఖర్, శేఖర్, చరణ్, రాజు పాల్గొన్నారు.

10న సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి మల్లు లక్ష్మి నామినేషన్

నవతెలంగాణ -నేరేడుచర్ల

ఈనెల 10న జరిగే సీపీఐ(ఎం) హుజూర్‌నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మల్లు లక్ష్మి నామినేషన్ కార్యక్రమం జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పారేపల్లి శేఖర్ రావు కోరారు. బుధవారం నేరేడుచర్ల లోని అరి బండి భవన్లో జరిగిన పట్టణ, మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీపీఐ(ఎం) అభ్యర్థి మల్లు లక్ష్మీ గారి సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. రాష్ట్రాన్ని 9 సంవత్సరాలు పరిపాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల వాగ్దానాలు అమలు చేయడంలో ప్రజలను మోసం చేసిందన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వలేదని, పేదలకు పక్కా గృహాలు కట్టించలేదన్నారు. బీజేపీ మతోన్మాద పేరుతో ప్రజల మధ్య చిచ్చు పెడుతూ, మనువాదాన్ని అమలు జరుపుటకు భారత రాజ్యాంగ ని మార్చి ఈ దేశం లౌకిక తత్వానికి తూట్లు పొడుచుటకు ప్రయత్నిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ పట్టణ మరియు మండల కార్యదర్శి కొదమగుండ్ల నగేష్, సిరికొండ శ్రీను, మరి నాగేశ్వరావు కుంకు తిరుపతయ్య, ఎడ్ల సైదులు, మీనయ్యా, అల్వాల శ్రీధర్, మచ్చ సోమయ్య, చలసాని అప్పారావు, కట్ట మధు నాగ సైదులు రాణమ్మ వరలక్ష్మి రాములమ్మ కృష్ణవేణి దేవయ్య పఠాన్ జానీ, వెంకన్న కోటయ్య వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

మండల కేంద్రంలో పోలీసుల కవాతు

నవతెలంగాణ-నాంపల్లి

రానున్న సాధారణ ఎన్నికల సందర్భంగా మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడడం కోసం నాంపల్లి మండలానికి వచ్చిన ఐటి బిపిఎఫ్ బలగాలతో నాంపల్లి పోలీసులు మండల కేంద్రంలో కవాతు నిర్వహించారు. ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునే విధంగా చూడడం, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజలకు రక్షణ కల్పించడానికి మేమున్నాము అని తెలియజేస్తూ భరోసా కల్పించడమే ఈ కవాతు ముఖ్య ఉద్దేశమని సబ్ ఇన్స్పెక్టర్ కె. లచ్చిరెడ్డి తెలిపారు.



బీఆర్ఎస్‌లోకి చేరికలు

నవతెలంగాణ-చింతపల్లి

మండల పరిధిలోని కుర్మేడ్ గ్రామానికి చెందిన 10 కుటుంబాలు బుధవారం కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లోకి దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్రకుమార్ సమక్షంలో చేరారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతావత్ బిల్యా నాయక్, రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, మాల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గోపిడి క్రిష్ణరెడ్డి, స్థానిక ఎంపీటీసీ శ్వేత శ్రీశైలం గౌడ్, అండెకార్ అశోక్, అండేకార్ వెంకటేష్, మాజీ ఎంపిటిసి పొగాకు సోమప్ప, పగడాల జంగయ్య ఇమ్రాన్ ఖాన్, గౌని వెంకటయ్య, గౌను శేఖర్‌లు ఉన్నారు.

'బీఆర్ఎస్ ప్రజలను సోమరులను చేస్తోంది'

నవతెలంగాణ-చింతపల్లి

సంక్షేమ పథకాలతో ప్రజలను మభ్యపెట్టి ప్రజలను సోమరులుగా మారుస్తున్నారని బీజేపీ దళిత మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు గాదరి జంగయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు ఉచితాలు ప్రకటించకుండా చదువుకున్న నిరుద్యోగులకు, ఉద్యోగాలు కల్పించి నిరుద్యోగ వ్యవస్థను రూపుమాపాలని వారు అన్నారు. తెలంగాణ రాష్ట్రం అప్పుల రాష్ట్రంగా మారిందని వారన్నారు. తమ ఓటు హక్కుతో అవినీతి ప్రభుత్వాలకు ప్రతి ఒక్కరికి గుణపాఠం చెప్పాలని వారన్నారు.



కనకదుర్గ ఆలయ హుండీల లెక్కింపు

నవతెలంగాణ-చిట్యాలటౌన్

పట్టణంలోని కనకదుర్గ ఆలయ హుండీల లెక్కింపు బుధవారం జరిగింది. దేవాదాయ ధర్మదాయ శాఖ జిల్లా అధికారి వెంకటలక్ష్మి, పర్యవేక్షణలో హుండీల తాళాలు తీశారు. మార్చి 29, 2023 నుండి నవంబర్ 8వ తేదీ వరకు నాలుగు హుండీల ద్వారా రూ.1,11,695లు నగదు వచ్చినట్లు ఆలయ అధికారి అంబటి నాగిరెడ్డి తెలిపారు. ఆలయ ధ్వజస్తంభం వద్ద ఈ లెక్కింపు చేపట్టారు. ఆలయ చైర్మన్ శీలా సత్యనారాయణ, రెవిన్యూ ఇన్స్పెక్టర్ మల్లికార్జున్ రావు, సహాయకులు అవిరొండి రమేష్, అర్చకులు దౌలతాబాద్ వాసుదేవ శర్మ, డైరెక్టర్లు గంజి వెంకటేశం, పోకల అచ్చాలు, బుద్ధ విమల కృష్ణమూర్తి, జిట్టా శేఖర్, సాయిరెడ్డి ప్రతాపరెడ్డి, వరకాంతం నర్సిరెడ్డి, కానిస్టేబుల్ సాయికుమార్, మున్సిపల్ బిల్ కలెక్టర్ మామిడాల సాయి లోకేష్, దేవాదాయ శాఖ సిబ్బంది జి పద్మ, మల్లారెడ్డి, తీగల పార్వతమ్మ తో పాటు మహిళా భక్తులు శీలా అనిత, గంగరాజు, గోవింద మిశ్రా చందా నాగలక్ష్మి, విజయ, వివేకానంద పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన పీడీ

నవతెలంగాణ-మాడుగులపల్లి



మండల పరిధిలోని చిరుమర్తి, ఆగామోత్కూర్ గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం రోజు పిడి కలిందిని తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని వర్షాలకు అప్రమంతంగా ఉండాలని ఐకెపి సిబ్బందికి సూచనలు ఇచ్చారు.

కొనసాగుతున్న నామినేషన్ల స్వీకరణ

నవతెలంగాణ-నిడమనూరు

నాగార్జున సాగర్ శాసన సభ నియోజక వర్గ నామినేషన్ స్వీకరణ కొనసాగుతుంది. బుధవారం ఆరవ రోజు మొత్తం ఆరుగురు అభ్యర్థులు నామినేషన్లు సమర్పించారు. అందులో చిట్టి మళ్ళ సైదులు (స్వాతంత్ర) సిలుముల గోపి (విద్యార్థుల రాజకీయ పార్టీ) మాసున అనిత (స్వాతంత్ర) కమల్ల జనార్దన్ (స్వాతంత్ర) గువ్వల సుబ్రమణ్యాం (స్వాతంత్ర) అభ్యర్థులు కాగా ఊటా విజయ్ (స్వాతంత్ర) బుదవారం రెండవ సెట్ నామినేషన్ పత్రాలను సమర్పించారు.